తెలంగాణ స్వరాష్ట్ర సమరయోధ పత్రిక
# జనంసాక్షి
www.janamsakshi.org
వరంగల్ - ఆదిలాబాద్
హన్మకొండ | జనగాం | ములుగు నిర్మల్ | మంచిర్యాల
ప్రొ॥ జయశంకర్ భూపాలపల్లి కొమురం భీం అసిఫాబాద్
మహబూబాబాద్
మంగళవారం
25 ఫిబ్రవరి 2025
పేజీలు : 08




సంఘం నుంచే గత ఎమ్మెల్సీలు.. ఐనా సమస్యలన్నీ గాలికి..

- ఓటేసిన టీచర్ల ఇబ్బందులను కాగితాలకే పరిమితం చేసిన నేతలు
- సొంత సంఘంలోనే నిరసన సెగలు.. నాయకుల తీరుపై విమర్శలు
- ఎన్నికల వేళ ముఖ్యమంత్రిని కలవడంతో టీచర్ల నుంచి ప్రశ్నల వర్షం

# పీఆర్‌టీయూ అధికార పాకులాట..!!

## గతంలో కేసీఆర్ చుట్టూ.. తాజాగా రేవంత్ రెడ్డి చుట్టూ..






కరీంనగర్/మెదక్, ఫిబ్రవరి 24 (జనంసాక్షి) :

“మాది ప్రధాన సంఘమని చెప్పకునే నాయకులు ఏండ్ల తరబడి సమస్యలు పరిష్కరించడంలో విఫలమయ్యారు. ఉపాధ్యాయుల ఇబ్బందులను కాగితాలకే పరిమితం చేసి చేతులు దులిపేసుకున్నారు. అధికారంలో ఏ పార్టీ ఉన్నా.. వారితో జతకట్టే నేతలు ఎన్నికల సమయంలోనే టీచర్ల ఇబ్బందులను ప్రస్తావన తెస్తున్నారు. గెలిచిన తర్వాత కొందరు ఫక్తు రాజకీయ నాయకుల్లాగే వ్యవహరిస్తున్నారు. మా ఇబ్బందులు పట్టించుకోండి మహాప్రభో అని వేడుకున్నా.. చెవిటోడి చెవిలో శంఖం ఊదిన చందంగా మారింది. ఈ సంఘం పెద్దలే గత ప్రభుత్వంలోని సీఎంను కలిసి.. తాజాగా ప్రస్తుత ముఖ్యమంత్రిని కలిసి మళ్లీ వినతులు సమర్పించడం, అనంతరం సానుకూల ప్రకటనలు చేయడంతో ఎమ్మెల్సీ ఎన్నికల వేళ వారికి టీచర్ల నుంచి ప్రశ్నల వర్షం కురుస్తోంది.

2లో...

# ఎమ్మెల్సీ ఎన్నికల్లో బీజేపీతో బీఆర్ఎస్ కుమ్మక్కు

- ఢిల్లీలో చీకటి ఒప్పందాలు
- మోడీ పదేళ్లలో తెలంగాణకు చేసింది శూన్యం
- కాంగ్రెస్ అధికారంలోకొచ్చిన అనతికాలంలోనే 54 వేల ఉద్యోగాలు ఇచ్చాం
- 24 వందల కోట్లతో యంగ్ ఇండియా స్కిల్ యూనివర్సిటీ ఏర్పాటు
- తెలంగాణ అభివృద్ధికి కిషన్ రెడ్డి, ఈటల అడ్డంకి
- ప్రభాకర్ రావును విదేశాల నుంచి రప్పిస్తే అరెస్టు చేస్తాం
- తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి





మంచిర్యాల ప్రతినిధి, ఫిబ్రవరి 24 (జనంసాక్షి) : కాంగ్రెస్ ప్రభుత్వం అధికారం చేపట్టిన అనతికాలంలోనే ఎన్నో సంక్షేమ కార్యక్రమాలను అమలు చేశామని,ఇచ్చిన హామీలను నెరవేర్చామని ప్రభుత్వం నుంచి లబ్ధిపొందిన పట్టభద్రులు కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్సీ అభ్యర్థిని భారీ మెజారిటీతో గెలిపించాలని తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పేర్కొన్నారు. సోమవారం నాడు మంచిర్యాల జిల్లా కేంద్రంలోని నస్పూర్ కలెక్టరేట్ ముందు ఎమ్మెల్సీ గ్రాడ్యుయేట్ ప్రచార పర్యటనలో భాగంగా డీసీసీ అధ్యక్షురాలు సురేఖ అధ్యక్షత వహించిన బహిరంగ సభలో మిగతా 2లో..




## ఎమ్మెల్సీ ఎన్నికలలో పొరపాట్లకు తావివ్వొద్దు

- జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద
- ఎమ్మెల్సీ పోలింగ్ విధుల పట్ల పూర్తి అవగాహన కలిగి ఉండాలి
- పీఓలు, ఏపీఓల శిక్షణా తరగతుల్లో కలెక్టర్

వరంగల్ ప్రతినిధి, ఫిబ్రవరి 24(జనంసాక్షి) : వరంగల్- ఖమ్మం- నల్గొండ ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఎన్నికల సంబంధించి ఈ నెల 27 న చేపట్టనున్న పోలింగ్ ప్రక్రియపై పూర్తి అవగాహన కలిగి ఉండాలని, ఎలాంటి పొరపాట్లకు తావివ్వకుండా పారదర్శకంగా నిర్వహించాలని జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద అన్నారు. సోమవారం జిల్లా కలెక్టరేట్ సమావేశ మందిరంలో కలెక్టర్ డాక్టర్ సత్య శారద అదనపు కలెక్టర్ సంధ్యారాణి తో కలసి వరంగల్- ఖమ్మం -నల్గొండ ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఎన్నికల విధులకు మిగతా 2లో..

# కుంగ్‌ఫూ కరాటే పోటీలలో బిట్స్ విద్యార్థుల ప్రభంజనం



**భూపాలపల్లి, ఫిబ్రవరి 24 (జనంసాక్షి):** భూపాలపల్లి పట్టణంలోని బాలాజీ ఇంటిగ్రేటెడ్ టీచింగ్ స్కూల్‌లోని విద్యార్థులు కుంగ్ ఫు, కరాటేలో అత్యుత్తమ ప్రదర్శన కనబరిచినందుకు గాను 'షాలిన్ డ్రాగన్ కుంగ్‌ఫు మార్షల్ ఆర్ట్స్ అకాడమీ, భూపాలపల్లి వారు మొదటి సారిగా జిల్లా స్థాయి ఓపెన్ టు ఆల్ స్టైల్‌లో భాగంగా విద్యార్థులకు మెడల్స్‌ను ప్రధానం చేశారు. బాలాజీ పాఠశాల నుండి గెలుపొందిన విద్యార్థులు టి.నిహాన్, టి. ధృతి పర్ణిక, మాగ్న నిర్వాణ, సహృది, శ్రీవల్లి, మధుస్మిత, అభినయ్, అవిక, అక్షర, స్నిగ్ధ , కౌశిక్ వివిధ విభాగాలలో గోల్డ్, సిల్వర్, బ్రాంజ్ మెడల్స్‌ను సాధించారు. స్థానిక ప్రిన్సిపాల్ ఎన్.రాజేష్ కుమార్ మాట్లాడుతూ గెలుపొందిన విద్యార్థులకు శుభాశీస్సులు తెలియజేస్తూ, విద్యార్థులు విద్యతో పాటు వివిధ రంగాలలో రాణించి భవిష్యత్తులో మంచి స్థాయిలో స్థిరపడాలని ఈ సందర్భంగా తెలియజేశారు. కరాటేలో గెలుపొందిన విద్యార్థుల తల్లిదండ్రులకు బాలాజీ పాఠశాల తరపున ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు. అలాగే బాలాజీ విద్యాసంస్థల చైర్మన్ డాక్టర్ ఏ. రాజేంద్రప్రసాద్ రెడ్డి చరవాణి ద్వారా విద్యార్థులకు శుభాకాంక్షలు తెలియజేస్తూ, తల్లిదండ్రులకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో మాస్టర్ అశోక్‌తో పాటు తల్లిదండ్రులు, ఉపాధ్యాయుని, ఉపాధ్యాయులు మరియు విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

# జర్నలిస్టులకు ప్రమాద భీమా సౌకర్యం కల్పించాలి

◆ జిల్లా కలెక్టర్‌కు టీయుడబ్ల్యూజే(ఐజేయు) వినతి



**జయశంకర్ భూపాలపల్లి బ్యూరో, (జనంసాక్షి):** జయశంకర్ భూపాలపల్లి జిల్లాలో పని చేస్తున్న ప్రింట్, ఎలక్ట్రానిక్ మీడియా జర్నలిస్టులందరికి ప్రమాద భీమా సౌకర్యం కల్పించాలని కోరుతూ టీయుడబ్ల్యూజే (ఐజేయు) జిల్లా కమిటీ ఆధ్వర్యంలో సోమవారం జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మకు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా టీయుడబ్ల్యూజే (ఐజేయు) జిల్లా అధ్యక్ష కార్యదర్శులు క్యాతం సతీష్, సామంతుల శ్యామ్‌లు మాట్లాడుతూ వార్తల సేకరణ కోసం నిరంతరం తిరుగుతూ, ప్రజలకు ప్రభుత్వాలకు మధ్య వారధిగా జర్నలిస్టులు పనిచేస్తున్నారని, ఎలాంటి జీతభత్యాలు లేకుండా నిరంతరం రోడ్లపై తిరుగుతూ వార్తలు సేకరిస్తున్న జర్నలిస్టులకు ఎప్పుడు ఏ ప్రమాదం జరుగుతుందో తెలియని పరిస్థితి ఉందని, కాబట్టి జర్నలిస్టుల కుటుంబాలకు భరోసా కల్పిస్తూ జిల్లాలో పనిచేస్తున్న జర్నలిస్టులందరికి ప్రమాద భీమా పాలసీ చేయించేందుకు జిల్లా కలెక్టర్ బడ్జెట్ నుండి నిధులు కేటాయించాలని కోరారు. వార్తల సేకరణలో ప్రమాదవశాత్తు జర్నలిస్టులకు ఏదైనా ప్రమాదం జరిగితే ఈ ప్రమాద భీమా ఎంతగానో ఉపకరిస్తుందని, ఈ ప్రమాద భీమా పాలసీని చేయించి, జిల్లాలో పని చేస్తున్న వర్కింగ్ జర్నలిస్టులందరికి ప్రమాద భీమా పత్రాలను అందజేయాలని ఈ సందర్భంగా వారు జిల్లా కలెక్టర్‌కు కోరారు. ఈ కార్యక్రమంలో ఐజేయు రాష్ట్ర హెల్త్ కమిటీ మెంబర్ సామల శ్రీనివాస్, రాష్ట్ర ఈసీ మెంబర్ విజయ్, ఐజేయు జిల్లా ఉపాధ్యక్షుడు తడుక సుధాకర్, టెంజు జిల్లా అధ్యక్షుడు కొంకుల సాంబయ్య, సీనియర్ జర్నలిస్ట్ డాక్టర్ సమ్మయ్య గౌడ్, జర్నలిస్టులు సాంబయ్య, రమేష్ తదితరులు పాల్గొన్నారు.

# మండల కేంద్రంలో ఘనంగా జన్మదిన వేడుకలు





**మహా ముత్తారం, ఫిబ్రవరి 24 (జనంసాక్షి) :** మండల కేంద్రంలో ఘనంగా జన్మదిన వేడుకలు జరిపించారు. సోమవారంయూత్ కాంగ్రెస్ ఆధ్వర్యంలో ఘనంగా శ్రీనుబాబు జన్మదిన వేడుకలు మహా ముత్తారం మండల, కేంద్రంలో,యూత్ కాంగ్రెస్ ఆధ్వర్యంలో శ్రీ పాద ట్రస్ట్ చైర్మన్ శ్రీ దుద్దిల్ల శ్రీను బాబు జన్మదిన వేడుకలు, కేక్ కట్, చేసి సంబరాలు జరుపుకున్నారు, అనంతరం, స్థానిక జడ్పీహెచ్ఎస్ స్కూల్లో విద్యార్థులకు పండ్ల పంపని చేశారు .ఈ కార్యక్రమంలో, యూత్ కాంగ్రెస్ మండల అధ్యక్షుడు జాటోత్ వంశిరాజ్, మండల పార్టీ అధ్యక్షుడు పక్కల సదవలి, PACS మాజీ చైర్మన్, ముక్కెర రాజమల్లు గౌడ్, మాజీ కోఆప్షన్ నెంబర్ నజీర్ ఖాన్, మండల పార్టీ ఉపాధ్యక్షుడు గద్దం రాజబాబు, రాజు నాయక్, మండల పార్టీ జనరల్ సెక్రెటరీ,అట్టెం రమేష్, సెక్రటరీ మోత్కూరి రవి, ప్రధాన కార్యదర్శి, మేకల మల్లయ్య,, గ్రామ శాఖ అధ్యక్షుడు లింగమల రాజయ్య, యూత్ కాంగ్రెస్ మండల ఉపాధ్యక్షుడు అశోక్, స్తంభంపల్లి pp,గ్రామ శాఖ అధ్యక్షుడు, జంగిడి రాజేష్,పెగడపల్లి గ్రామ శాఖ అధ్యక్షుడు రామగిరి రాజయ్య,సీనియర్ నాయకులు.. తాటి, లచ్చయ్య, చకినాల రాజు, పుట్టల మల్లయ్య, బిలుగు తిరుపతి, దాసరి రవి.మాజీ వార్డ్ మెంబర్ దామరకుంట తిరుపతి, యువజన కాంగ్రెస్ నాయకులు, సీనియర్ మారుపాక రాజేంద్రప్రసాద్, గజ్జల నరేష్, నీలాల రాజు, మహేందర్, అజయ్, రవి, అశోక్, సంపత్,మరియు కాంగ్రెస్ పార్టీ నాయకులు.. యువజన నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# ఎమ్మెల్సీఅభ్యర్థి నరేందర్ రెడ్డి గారిని భారీ మెజార్టీతో గెలిపించండి



**మహా ముత్తారం,(జనంసాక్షి) :** ఐటి పరిశ్రమల, శాసనసభ వ్యవహారాల శాఖ మంత్రి శ్రీ దుద్దిల్ల శ్రీధర్ బాబు,యువ నాయకుడు దుద్దిల్ల శ్రీను బాబు ఆదేశాల మేరకు , సోమవారంమండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు పక్కల సదవలి గారి ఆధ్వర్యంలో ఉమ్మడి మెదక్, నిజామాబాద్, అదిలాబాద్ , కరీంనగర్, పట్టభద్రుల నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్సీ అభ్యర్థి మన ఆల్పోర్స్,, డాక్టర్ వూట్కూరి నరేందర్ రెడ్డికి మద్దతుగా దొబ్బలపాడు మోడల్ స్కూల్, మరియు మాదారం పాఠశాల, ఉపాధ్యాయ పట్టుబద్రులని కలిసి డాక్టర్ వుట్కూరు నరేందర్ రెడ్డి గారికి మొదటి(1) ప్రాధాన్యత ఓటు వేసి అత్యధిక మెజార్టీతో గెలిపించాలని కోరుతూ ప్రచారం చేస్తూ చెప్పారు. ఈ కార్యక్రమంలో, యూత్ కాంగ్రెస్ మండల అధ్యక్షుడు జాటోత్ వంశిరాజ్, పిఏసిఎస్ మాజీ చైర్మన్ ముక్కెర రాజమల్లుగౌడ్, మాజీ కోఆప్షన్ మెంబర్, నజీర్ ఖాన్, మండల పార్టీ ఉపాధ్యక్షుడు గద్దం రాజబాబు, మండల ప్రధాన కార్యదర్శి మేకల మల్లయ్య, యూత్ కాంగ్రెస్ మండల ఉపాధ్యక్షుడు కొండ గొర్ల అశోక్, మహా ముత్తారం, గ్రామ శాఖ అధ్యక్షుడు లింగమల్ల రాజయ్య, పెగడపల్లి గ్రామ శాఖ అధ్యక్షుడు రామగిరి రాజయ్య, స్తంభంపల్లి పీపీ గ్రామ శాఖ అధ్యక్షుడు జంగిడి రాజేష్, సీనియర్ నాయకుల, సకినాల రాజు సుదాటి సుగుణాకర్ రావు, చిటూరి అశోక్, యువజన కాంగ్రెస్ నాయకులు మారుపాక రాజేంద్రప్రసాద్, వావిళ్ళ రవి, గుండాల మహేందర్,పాల్గొన్నారు.

# నేటి నుండే మహాశివరాత్రి ఉత్సవాలు ప్రారంభం





**కాళేశ్వరం, ఫిబ్రవరి 24,(జనంసాక్షి) :** జయశంకర్ భూపాలపల్లి జిల్లా లోని పవిత్ర పుణ్యక్షేత్రం కాళేశ్వర క్షేత్రంలో ఈ నెల 25 నుంచి మూడు రోజుల పాటు మహాశివరాత్రి ఉత్సవాలు ఘనంగా జరగనున్నాయి. ఈ మహాశివరాత్రి ఉత్సవాలకు ఆలయ అధికారులు ఏర్పాట్లు చేపడుతున్నారు. 25న గణపతి పూజతో ఉత్సవం ప్రారంభం అవుతుందని, సాయంత్రం ఊరేగింపు, ఎదుర్కోలు సేవ, 26న సాయంకాలం 4.35 గంటలకు శుభానంద ముక్తీశ్వర కల్యాణం, రాత్రి 12 గంటలకు లింగోద్భవ పూజ, 27న ఆదిముక్తీశ్వరాలయంలో స్వామి వారి కల్యాణం నిర్వహించనున్నట్లు ఆలయ ఉప ప్రధాన అర్చకులు ఫణీంద్ర శర్మ తెలిపారు.కావున భక్తులు అధిక సంఖ్యలో తరలివచ్చి త్రివేణి సంగమంలో పుణ్యస్నానాలు ఆచరించి, స్వామి వారిని దర్శించుకొని, రుద్రాభిషేకం పూజలు నిర్వహించుకోవాలని అర్చకుడు పేర్కొన్నారు.

# నూతన దంపతులను ఆశీర్వదించిన గండ్ర దంపతులు



**శాయంపేట, ఫిబ్రవరి 24 (జనంసాక్షి):** శాయంపేట మండలం, సూరంపేట గ్రామానికి చెందిన పింగిళి శోభారాణి - రవి కుమార్ రెడ్డి కుమారుడు సతీష్ కుమార్ -తేజశ్రీ వివాహ రిసెప్షన్ కార్యక్రమంలో పాల్గొని నూతన వధూవరులను ఆశీర్వదించిన భూపాలపల్లి మాజీ ఎమ్మెల్యే గండ్ర వెంకట రమణా రెడ్డి ,వరంగల్ జిల్లా జడ్పీ మాజీ ఛైర్పర్సన్ , భూపాలపల్లి జిల్లా బిఆర్ఎస్ పార్టీ జిల్లా అధ్యక్షురాలు గండ్ర జ్యోతి. ఈ వివాహ వేడుకలో శాయంపేట మండల ప్రజా ప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# పల్లెపాడు దామోదర్‌ను పరామర్శించిన చల్లా ధర్మారెడ్డి



**పరకాల, ఫిబ్రవరి 24 (జనంసాక్షి):** సర్వోదయ యూత్ ఆర్గనైజేషన్ కార్యదర్శి డాక్టర్ పల్లెపాడు దామోదర్ తల్లి బంగరమ్మ ఇటీవల మృతిచెందగా సోమవారం రోజున హన్మకొండలోని వారి నివాసంలో ఆమె కుటుంబసభ్యులను పరకాల మాజీ ఎమ్మెల్యే చల్లా ధర్మారెడ్డి పరామర్శించారు. ఈ సందర్భంగా బంగరమ్మ మృతికి గల కారణాలను కుటుంబ సభ్యులను అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ నాయకులు నిమ్మగడ్డ వేంకటేశ్వర రావు,గురిజపల్లి ప్రకాష్ రావు, లేతాకుల సంజీవ రెడ్డి,చింతిరెడ్డి మధుసూదన్ రెడ్డి,పోలీస్ ధర్మారావు,పుండ్రు జైపాల్ రెడ్డి, అంకతి నాగేశ్వర్ రావు,సుంకరి శివ,దుబాసి నవీన్ తదితరులు పాల్గొన్నారు.

# పోగొట్టుకున్న సెల్ ఫోన్లు అప్పగింత



**చిట్యాల ఫిబ్రవరి 24 (జనంసాక్షి) :** ఇటీవల తమ మొబైల్ ఫోన్లు పోగొట్టుకున్న మండలంలోని చల్లగరిగ గ్రామానికి చెందిన బరన్ రెడ్డి, మండల కేంద్రానికి చెందిన గోల్కొండ సతీష్ లకు సెల్ ఫోన్ లను తిరిగి చిట్యాల సీఐ మల్లేష్ యాదవ్ , ఎస్ఐ శ్రావణ్ కుమార్ సోమవారం అప్పగించారు. తమ మొబైల్స్ పోగొట్టు కున్నట్లు వీరు పోలీస్ స్టేషన్ లో ఫిర్యాదు చేయగా, సిఈఐఆర్ టెక్నాలజీ సహకారంతో విచారణ జరిపి మొబైల్ ఫోన్లు గుర్తించినట్లు సీఐ,ఎస్సై తెలిపారు .దొరికిన మొబైల్ ఫోన్లను తిరిగి వాటి యాజమాన్లకు అప్పగించినట్లు వారు తెలిపారు. మొబైల్స్ గుర్తించడంలో కృషి చేసిన కానిస్టేబుల్స్ లాల్ సింగ్ ను సీఐ, ఎస్సై అభినందించారు. అనంతరం వారు ఈ సందర్భంగా మాట్లాడుతూ ప్రజలకి ఎవరికైనా మొబైల్స్ దొరికితే పోలీస్ స్టేషన్లో అప్పజెప్పాలని, ఇప్పుడున్న ఆధునాతన టెక్నాలజీని ఉపయోగించి మొబైల్స్‌ని సులువుగా గుర్తించవచ్చు. దొరికిన మొబైల్స్ తమ వద్ద ఉంచుకోకుండా పోలీస్ స్టేషన్లో అప్పగించి మంచి మనసు చాటుకోవాలని తెలిపారు.

# గంగ పూజతో ప్రారంభమైన బ్రహ్మోత్సవాలు



**బచ్చన్నపేట, ఫిబ్రవరి 24 (జనంసాక్షి):** జనగామ జిల్లా బచ్చన్నపేట మండలం కొడవటూర్ గ్రామంలోని కోరిన కోర్కెలు తీర్చే స్వామిగా ప్రసిద్ధి చెందిన శ్రీ స్వయంభు సిద్దేశ్వర స్వామి బ్రహ్మోత్సవాలు గంగ పూజతో ప్రారంభమయ్యాయి. నాలుగు రోజులుగా జరిగే ఈ ఉత్సవాలు సోమవారం గంగ పూజతోపాటు పృతీకరణము. అవగాహన దేవత పూజ. పంచామృత శత రుద్రాభిషేకం. మంత్రపుష్పము. తీర్థ ప్రసాద వితరణ పూజ జరిగాయి. ఈ కార్యక్రమంలో ఆలయ చైర్మన్ ఆముదాల మల్లారెడ్డి. ఈవో చిందం వంశీ. ప్రధాన అర్చకులు ఓం నమశ్శివాయ. ఆలయ కమిటీ. సిబ్బంది ఉన్నారు.

# ఎమ్మెల్సీ ఎన్నికల్లో మొదటి ప్రాధాన్యత ఓటు వేసి గెలిపించండి

◆ ఎమ్మెల్సీ అభ్యర్థి అలుగుబెల్లి నర్సిరెడ్డి




**జయశంకర్ భూపాలపల్లి బ్యూరో, (జనంసాక్షి):** ఈ నెల 27న జరిగే వరంగల్, ఖమ్మం, నల్లగొండ ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఎన్నికల్లో మొదటి ప్రాధాన్యత ఓటు వేసి తనను గెలిపించాలని ఎమ్మెల్సీ అభ్యర్థి అలుగుబెల్లి నర్సిరెడ్డి కోరారు. జయశంకర్ భూపాలపల్లి జిల్లాకేంద్రంలోని ప్రెస్ క్లబ్‌లో సోమవారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ వరంగల్, ఖమ్మం, నల్లగొండ ఉపాధ్యాయ నియోజకవర్గానికి జరిగే ఎన్నికలలో ఓటరుగా నమోదైన ఉపాధ్యాయులు, అధ్యాపకులు తనకు మొదటి ప్రాధాన్యత ఓటు వేయాలని అభ్యర్థించారు. 2019 ఎన్నికల్లో తనను గెలిపించారని, గెలిపించిన నాటి నుండి నేటివరకు ఉపాధ్యాయుల, అధ్యాపకుల గొంతుకగా సమస్యలన్నింటిపై శాసన మండలిలోను, శాసన మండలి బయట స్పందించానని చెప్పారు. రాష్ట్రంలో మొదటి పిఆర్సి ఆలస్యమవుతున్న సందర్భంలో 2020 మార్చి 5న ఇందిరాపార్కు వద్ద నిరాహారదీక్ష చేశానని, శాసన మండలి జరుగుతున్న సమయంలోనే పీఆర్సి రిపోర్టు 7.5శాతం ఫిట్మెంటుతో రాష్ట్ర ప్రభుత్వానికి సమర్పిస్తే, మండలిలోనే, ప్రభుత్వ సూచనతో 7.5శాతం ఫిట్మెంటు సూచించి ఉండవచ్చు కానీ, రాష్ట్ర ప్రభుత్వం 30శాతం ఫిట్మెంటు ఇవ్వవలసిందేనని ప్రస్తావించి, 30శాతం ఫిట్ మెంటుతో పిఆర్సి సాధనలో తాను కృషి చేసినట్లు గుర్తు చేశారు. ప్రమోషన్స్కు టెట్ సమస్య ప్రధాన అడ్డంకిగా ఉన్న స్థితిలో ఢిల్లీకి వెళ్ళి యన్సీటిఇ చైర్మన్, సెక్రెటరీతో మాట్లాడి పరిష్కారము చేశానని, జూన్ 16న ఉపాధ్యాయ సంఘ నాయకులతో పాటు ముఖ్యమంత్రిని కలిసి మాట్లాడటం వల్లనే బదిలీలు, పదోన్నతుల ప్రక్రియ వేగంగా పూర్తి చేయడం జరిగిందని, గిరిజన సంక్షేమ పాఠశాలల ఉపాధ్యాయుల బదిలీలు, పదోన్నతులు చేయించానని తెలియజేశారు. పాఠశాలల్లో క్లీనింగ్, సర్వీసు పనుల కొరకు విద్యాశాఖ నుండి గ్రాంట్సు మంజూరు చేయించడం జరిగిందని, పాఠశాలల విద్యుత్తు బిల్లులు రాష్ట్ర ప్రభుత్వం చెల్లించే విధంగా కృషి చేశానన్నారు. ఇంకా అనేక సమస్యల పరిష్కారానికి కృషి చేశానని, రానున్న రోజుల్లో మరిన్ని సమస్యలు పరిష్కరించేందుకు తనవంతు కృషి చేస్తానని ఈ సందర్భంగా ఆయన అన్నారు. ఈ సమావేశంలో టిపిటిఎఫ్ రాష్ట్ర కార్యదర్శి రావుల రమేష్, టీఎస్ యుటిఎఫ్ ప్రధాన కార్యదర్శి కొత్త కుమారస్వామి, టిపిటిఎఫ్ జిల్లా అధ్యక్షులు బి.సేవా నాయక్, టీఎస్ యుటిఎఫ్ జిల్లా కార్యదర్శులు సిహెచ్, రఘుపతి రెడ్డి, జి.వీరన్న పాల్గొన్నారు.

# ఎమ్మెల్సీ ఎన్నికల్లో భాజాపా అభ్యర్థులను గెలిపించండి

◆ భాజపా అధ్యక్షుడు మల్లేశ్



**నిర్మల్ బ్యూరో, ఫిబ్రవరి24,(జనంసాక్షి):** బైంసా పట్టణంలోనీ ఏపి నగర్, శాస్త్రి నగర్, సుభాష్ నగర్ ఏరియాలో ప్రయివేటు స్కూళ్లలో పనిచేస్తున్న టీచర్లను గ్రాడ్యుయేట్లను కలిసిమొదటి ప్రాధాన్యత బీజేపీ బలపరిచిన సి అంజి రెడ్డిని టీచర్స్ ఎమ్మెల్సీ అభ్యర్థి కొమురయ్యలకు ఓటు వేసి గెలిపించాలని కోరారు. సోమవారం బిజెపి పట్టణ అధ్యక్షుడు మల్లేశ్ ఆధ్వర్యంలో ప్రచారం నిర్వహించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ.ప్రశ్నించే గొంతుకలను గెలిపించాలని కోరారు. నరేంద్రమోదీ ఆధ్వర్యంలో దేశం అభివృద్ధి పథంలో ముందుకు కొనసాగుతుందని,తెలిపారు. ఈకార్యక్రమంలో గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ కన్వీనర్ బండారి దిలీప్, కాసరోళ్ళ ప్రవీణ్ టీచర్ ఎమ్మెల్సీ కో కన్వీనర్ ప్రవీణ్ బిజెవైఎం అసెంబ్లీ కన్వీనర్ అనిల్, మాజీ కౌన్సిలర్ సాహెబ్ రావ్ ,ఓబీసీ మోర్చ పట్టణ అధ్యక్షుడు వెంకటేశ్, నాయకులు రాకేష్ పాల్గొన్నారు.

# రామలింగేశ్వర స్వామిని దర్శించుకున్న బిజెపి నేతలు



**పరకాల, ఫిబ్రవరి 24 (జనంసాక్షి):** పరకాల నియోజకవర్గం దామెర మండలం ఊరుగొండ గ్రామంలోని శ్రీ భవాని రామలింగేశ్వర స్వామి దేవాలయంలో స్వామివారి కళ్యాణ మహోత్సవాలు ఘనంగా జరిగాయి. బుధవారం రోజున బిజెపి పరకాల నియోజకవర్గం కంటెస్టెడ్ ఎమ్మెల్యే డాక్టర్ పగడాల కాళీ ప్రసాద్, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు డాక్టర్ విజయ చందర్ రెడ్డి పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించి స్వామివారిని దర్శించుకున్నారు .ఈ కార్యక్రమంలో హనుమకొండ జిల్లా ఉపాధ్యక్షులు గురిజాల శ్రీరామ్ రెడ్డి, మండల అధ్యక్షులు వేల్పుల రాజ్ కుమార్, శక్తి కేంద్ర ఇన్చార్జ్ గండు పరశురాం, బూత్ అధ్యక్షులు రవీందర్, శివ, విగ్నేష్, గడ్డం కార్తీక్, గడ్డం వేణు కార్యకర్తలు, తదితరులు, భక్తులు పాల్గొన్నారు.

# ప్రజా వినతుల పరిష్కారంపై దృష్టి సారించండి

◆ ప్రజల నుండి విజ్ఞప్తుల స్వీకరణ ◆ బల్దియా ప్రధాన కార్యాలయంలో ప్రజావాణి కార్యక్రమం







**వరంగల్ ఎంజీఎం, ఫిబ్రవరి24(జనంసాక్షి):** ప్రజా వినతుల పరిష్కారంపై దృష్టి సారించాలని బల్దియా కమిషనర్ డా. అశ్విని తానాజీ వాక డే అన్నారు.సోమవారం ప్రజావాణి కార్యక్రమాన్ని పురస్కరించుకొని బల్దియా ప్రధాన కార్యాలయంలోని కౌన్సిల్ హాల్‌లో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో కమిషనర్ పాల్గొని వివిధ సమస్యల పరిష్కారం కోసం ప్రజల నుండి స్వీకరించిన దరఖాస్తు లను పరిష్కార నిమిత్తం ఆయా విభాగాల ఉన్నతాధికారులకు అందజేశారు.ఈ సందర్భంగా స్వీకరిం చిన ఫిర్యాదుల వివరాలు విభాగాల వారిగా, ఇంజనీరింగ్ 13,హెల్త్, సానిటేషన్8,ప్రాపర్టీ టాక్స్(రెవెన్యూ)10,టౌన్ ప్లానింగ్33,మంచినీటి సరఫరా1,మొత్తంగా 65 వినతులు స్వీకరించారు.ఈ కార్యక్రమంలో అదనపు కమిషనర్ జోనా, ఎస్ఈ ప్రవీణ్ చంద్ర, సిఎంహెచ్ఓ డా. రాజారెడ్డి,బయాలజిస్ట్ మాధవ రెడ్డి, హెచ్ ఓలు రమేష్, లక్ష్మారెడ్డి ఇన్చార్జి సిపి రవీందర్ రాడేకర్, డిప్యూటీ కమిషనర్లు ప్రసన్న రాణి, రాజేశ్వర్, పన్నుల అధికారి రామకృష్ణ, తదితరులు పాల్గొన్నారు.

# జాతీయ స్థాయి సాఫ్ట్ బాల్‌లో ఎంపికైన క్రీడాకారిని అఖిల



**నెరడిగొండ ఫిబ్రవరి24(జనంసాక్షి):** సాఫ్ట్ బాల్ పోటీలు ఇటీవల నిజామాబాదు జిల్లా ఆర్మూర్ మినీ స్టేడియంలో 11వ సీనియర్ సాఫ్ట్ బాల్ మహిళా,పురుషుల ఛాంపియన్ షిప్ రాష్ట్ర స్థాయి పోటీలు తేదీ 02 ఫిబ్రవరి 2025 నుండి ఫిబ్రవరి 3వ తేదీ వరకు జరిగిన పోటీలో ఆదిలాబాద్ జిల్లా తరుపున ఒరగంటి అఖిల ఆడి బెస్ట్ అల్ రౌండర్ లో ప్రశంసలు ఇండియా జాయింట్ సెక్రటరీ శోభన్ బాబు చేతుల మీదిగ అందుకున్నారు. మహారాష్ట్ర లోని అమరావతి నగరంలో ఈనేల తేదీ 22 నుండి 26 వరకు జరిగే 46వ సాఫ్ట్ బాల్ జాతీయ స్థాయి పోటీలో ఆదిలాబాద్ జిల్లా ఒంగంటి అఖిల తెలంగాణ జట్టు తరుపున ప్రతినిధ్యం వహిస్తున్నట్లు జిల్లా అధ్యక్షులు ఎమ్మెల్యే జాదవ్ అనిల్, ప్రధాన కార్యదర్శి గస్కంటి గంగాధర్ లు పేర్కొన్నారు.ఈ సందర్భంగా జిల్లా అసోసియేషన్ సభ్యులు గోడం జ్యోతిరామ్ అఖిల్ పీడీ నాగరాజ్ శ్యామ్ మోహన్ తిరుపతి గౌతమ్ లు అభినందించారు.

# సీఎం సమావేశానికి తరలిన కాంగ్రెస్ శ్రేణులు



**బెల్లంపల్లి, ఫిబ్రవరి 24, (జనంసాక్షి) :** మంచిర్యాల జిల్లా కేంద్రంలో సోమవారం ఏర్పాటు చేసిన పట్టభద్రుల ఆత్మీయ సమ్మేళనంలో సీఎం రేవంత్ రెడ్డి హాజరుకానుండటంతో బెల్లంపల్లి పట్టణంలో కాంగ్రెస్ శ్రేణులు బెల్లంపల్లి ఎమ్మెల్యే గడ్డం వినోద్ ఆధ్వర్యంలో భారీగా తరలివెళ్లారు. పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికలు ఈనెల 27న ఉండటంతో ఎమ్మెల్సీ ఎన్నికల్లో కాంగ్రెస్ తరపున పోటీ చేస్తున్న అల్ఫోర్స్ విద్యా సంస్థల అధినేత నరేందర్ రెడ్డి గెలుపు కోసం ప్రచారం భాగంగా ఆత్మీయ సమ్మేళనం ఏర్పాటు చేశారు. ముఖ్యమంత్రి రేవంత్ ఎన్నికల ప్రచారంలో భాగంగా ఏర్పాటు చేసిన సమ్మేళనానికి కాంగ్రెస్ శ్రేణులు భారీగా తరలివెళ్లారు. ఈకార్యక్రమంలో మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ కారుకూరి రాంచందర్, టీపీసీసీ ప్రచార కమిటీ జాయింట్ కన్వీనర్ నాతరి స్వామి, కాంగ్రెస్ పార్టీ పట్టణాధ్యక్షుడు ముచర్ల మల్లయ్య తదితరులు ఉన్నారు.

# తెలంగాణ స్టేట్ జర్నలిస్ట్ యూనియన్ సభ్యత్వ నమోదు కార్యక్రమం



**భూపాలపల్లి, ఫిబ్రవరి 24 (జనంసాక్షి):** తెలంగాణ స్టేట్ జర్నలిస్ట్స్ యూనియన్ రాష్ట్ర అధ్యక్షుడు నారగోని పురుషోత్తం,రాష్ట్ర ప్రధాన కార్యదర్శి అనిల్ కుమార్ ఆదేశాల మేరకు రాష్ట్ర ఆర్గనైజింగ్ సెక్రటరీ పావుశెట్టి శ్రీనివాస్ ఆధ్వర్యంలో సోమవారం జయశంకర్ భూపాలపల్లి జిల్లాలో యూనియన్ సభ్యత్వాలను ప్రారంభించారు. కాకతీయ ప్రెస్ క్లబ్‌లో జిల్లా అధ్యక్షుడు ఎడ్ల సంతోష్, ప్రధాన కార్యదర్శి దొమ్మటి రవిందర్ లు కలిసి యూనియన్ సభ్యత్వ నమోదు చేసి రసీదు అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ జర్నలిస్టుల సమస్యల పట్ల టి.ఎస్.జే.యూ యూనియన్ నిరంతరం పనిచేస్తుందాన్నారు. తెలంగాణ స్టేట్ జర్నలిస్టు యూనియన్ ఆధ్వర్యంలో సభ్యత్వం పొందిన ప్రతి సభ్యునికి రూ.5 లక్షల ప్రమాద భీమాను రాష్ట్రం అంతటా అమలు చేస్తున్నామని తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఉపాధ్యక్షుడు గట్టు రవి టి.ఎస్.జె.యూ సంయుక్త కార్యదర్శి పల్నాటి రాజు కడపాక రవి,కోశాధికారి శేఖర్ నాని,జిల్లా సంయుక్త కార్యదర్శి,బొచ్చు భూపాల్,ఈసి మెంబెర్ కె.దేవేందర్, బొల్లపెల్లి జగన్,మారపెల్లి చంద్రమౌళి తదితరులు పాల్గొన్నారు.

# ఆటో యూనియన్ ప్రెసిడెంట్ ముందస్తు అరెస్టు



**బెల్లంపల్లి, ఫిబ్రవరి 24, (జనంసాక్షి) :** మంచిర్యాల జిల్లా కేంద్రంలో సోమవారం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఎమ్మెల్సీ పట్టభద్రుల ఎన్నికల ప్రచార సభ ఉండటంతో ముందస్తుగా బెల్లంపల్లి ఆటో యూనియన్ ప్రెసిడెంట్ కట్ట రాంకుమార్‌ను అదుపులో తీసుకొని అరెస్టు చేశారు. ఈసందర్భంగా ఆటో యూనియన్ ప్రెసిడెంట్ కట్ట రాంకుమార్ మాట్లాడుతూ అక్రమ అరెస్టులతో ఆటో డ్రైవర్ల ఉద్యమాన్ని ఆపలేరని అన్నారు. ఎన్నికల ముందు ఇచ్చిన హామీలు సీఎం రేవంత్ రెడ్డి నెరవేర్చే వరకు ఉద్యమం ఉధృతం చేస్తామన్నారు. మహాలక్ష్మి పథకం ద్వారా ఆర్టీసీ బస్సులలో మహిళలకు ఉచిత ప్రయాణం ఇవ్వడం వల్ల ఆటో డ్రైవర్లు ఉపాధి కోలిపోయి కుటుంబ పోషణ భారమై ఆత్మహత్యలు చేసుకుంటున్నారని అన్నారు. ఆత్మహత్యలు చేసుకున్న ఆటో డ్రైవర్ల కుటుంబాలకు 20 లక్షల రూపాయలు ప్రకటించాలని డిమాండ్ చేశారు. ఆటో డ్రైవర్లకు ఏడాదికి 12,000, ప్రత్యేక కార్పొరేషన్, ఇండ్లు లేని ఆటో డ్రైవర్లకు ఇందిరమ్మ ఇల్లు మంజూరు చేయాలని డిమాండ్ చేశారు. హామీలు అమలు చేయకుంటే స్థానిక సంస్థల ఎన్నికలలో ఆటో డ్రైవర్ల సత్తా ఏంటో చూపిస్తామని హెచ్చరించారు.

# ఎన్నికల విధులను పకడ్బందీగా నిర్వహించాలి

◆ జిల్లా ఎన్నికల అధికారి రాహుల్ శర్మ





**జయశంకర్‌భూపాలపల్లిబ్యూరో,(జనంసాక్షి):** ఎన్నికల విధులను పకడ్బందీగా నిర్వహించాలని జిల్లా ఎన్నికల అధికారి రాహుల్ శర్మ కోరారు. ఈ నెల 27న జరిగే ఉపాధ్యాయ, పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికలకు సంబంధించి సోమవారం కలెక్టరేట్ సమావేశపు హాలులో కాటారం, భూపాలపల్లి డివిజన్ల పిఓ, ఎపిఓలకు రెండో విడత శిక్షణా కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సిబ్బంది పోలింగ్ కేంద్రాలకు ముందురోజే చేరుకుని ఓటర్ల జాబితా, బ్యాలెట్ పేపర్లు, బ్యాలెట్ బాక్సులు, ఎలక్షన్ సామగ్రిని పరిశీలించుకు పోలింగ్ నిర్వహణకు అన్ని ఏర్పాట్లు చేయాలని సూచించారు. 26న ఉదయం ఐడిఓసి కార్యాలయంలో ఏర్పాటు చేసిన డిస్ట్రిబ్యూషన్ కేంద్రంలో పోలింగ్ సామగ్రి అందజేస్తామని తెలిపారు. 27న ఉదయం 8 గంటల నుంచి సాయంత్రం 4 గంటల వరకు పోలింగ్ జరుగుతుందని తెలిపారు. ప్రశాంత వాతావరణంలో ఎలాంటి పొరపాట్లుకు తావులేకుండా ఎన్నికల విధులు నిర్వహించాలని, ఏదేని పొరపాటు జరిగితే ఎన్నికల సంఘం ఆదేశాల ప్రకారం కఠిన చర్యలు ఉంటాయని ఆయన అన్నారు. ఈ సమావేశంలో అదనపు కలెక్టర్ అశోక్ కుమార్, కాటారం సబ్ కలెక్టర్ మయాంక్ సింగ్, భూపాలపల్లి ఆర్డిఓ రవి, పిఓలు, ఎపిఓలు తదితరులు పాల్గొన్నారు.

# కాంగ్రెస్ పార్టీ పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల ప్రచారం

◆ ఎస్సి సెల్ జిల్లా చైర్మన్ దండు రమేష్



**మల్హర్, ఫిబ్రవరి 24(జనంసాక్షి) :** ఉమ్మడి కరీంనగర్, మెదక్, నిజామాబాద్, అదిలాబాద్ జిల్లాల కాంగ్రెస్ పార్టీ పట్టభద్రుల ఎమ్మెల్సీ అభ్యర్థి ఊట్కూరి నరేందర్ రెడ్డి (అల్ఫోర్స్) ఫిబ్రవరి 27న జరిగే ఎన్నికల్లో మీ అమూల్యమైన ఓటు సీరియల్ నంబర్ రెండు మీద మీ మొదటి ప్రాధాన్యత ఓటు 1 వేసి కాంగ్రెస్ పార్టీ బలపర్చిన అభ్యర్థి వి నరేందర్ రెడ్డిని ఆశీర్వదించాలని కోరుతూ జయశంకర్ భూపాలపల్లి జిల్లా కాంగ్రెస్ పార్టీ ఎస్సి విభాగం జిల్లా చైర్మన్ దండు రమేష్ అధ్యర్యంలో జయశంకర్ భూపాలపల్లి జిల్లా,మంథని నియోజకవర్గం, మల్హర్ మండలంలో విస్తృత ప్రచారం చేయడం జరిగింది,ముందుగా కేంద్రమైన తాడిచెర్లలో జూనియర్ కాలేజీ అధ్యాపక బృందాన్ని కలిసి ఓటు అభ్యర్థించడం జరిగింది,తాడిచెర్ల హైస్కూల్‌లో,పెద్దతుండ్ల హైస్కూల్‌లో, కస్తూర్బా బాలికల హైస్కూల్,జూనియర్ కాలేజీలలో విస్తృత ప్రచారం చేయడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా రాష్ట్ర ట్రేడ్ కార్పొరేషన్ చైర్మన్ ఐత ప్రకాష్ రెడ్డి,మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు బడితల రాజయ్య, పిఎసిఎస్ చైర్మన్ ఇప్ప మొండయ్య, జిల్లా కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షులు ఐత రాజిరెడ్డి,పీఎసిఎస్ వైస్ చైర్మన్ ప్రకాష్,పిఎసిఎస్ డైరెక్టర్ తిరుపతి రావు,కేసారపు చంద్రయ్య, కుంట సదానందం,ఆంజనేయులు,మధు,రాజు,మోగిలి, పాల్గొన్నారు.

# ఆవును చంపింది పులి కాదు

◆ అటవీ శాఖ అధికారుల స్పష్టీకరణ



**మల్హర్,ఫిబ్రవరి 24(జనంసాక్షి) :**భూపాలపల్లి జిల్లా మల్హర్ రావు మండల కేంద్రమైన తాడిచర్ల గ్రామపంచాయతీకి అమ్లెట్ గ్రామమైన కాపురం శివారులో ఆవును పెద్దపులి హతమార్చిందని ప్రచారంలో ఎలాంటి వాస్తవం లేదని ఫారెస్ట్ అధికారులు తెలిపారు. కాపురం శివారులో చుట్టూ నాలుగు,ఐదు కిలోమీటర్ల పరదిలో పెద్ద పులికి సంబందించిన ఎలాంటి ఆనవాలు, పులి పాదముద్రలు కనిపించలేదు అని ఫారెస్ట్ అధికారులు పేర్కొన్నారు.ఆవు కాలేబారం దగ్గర కూడా పులి ఆనవాలు, గుర్తులు పాదముద్రలు లభించలేదు అని తెలిపారు.ప్రజలు ఎలాంటి భయందోళన పెట్టుకోవద్దని ఫారెస్ట్ అధికారులు తెలిపారు.పులి గురించి ఎలాంటి సమాచారం ఐనా అటవీ శాఖ అధికారులకు తెలియజేయండి అని చుట్టూ ప్రక్క గ్రామాల ప్రజలకు విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో ఎఫ్ఎస్ఓ కొయ్యూరు, తాడిచర్ల సెక్షన్ అధికారి లక్ష్మన్, బిట్ ఆఫీసర్లు మహేందర్,నరేష్,శ్రీకాంత్,వచార్లు, అటవీ శాఖ సిబ్బంది పాల్గొన్నారు.

## విద్యార్థుల్లో సృజనాత్మకతను

# వెలికితీయడానికే పోటీలు

◆ ఎంఈఓ హనుమంతరావు



**నడికూడ,(జనంసాక్షి):** విద్యార్థుల్లో దాగివున్న సృజనాత్మకతను వెలికి తీసి వారిలో సమైక్య భావాన్ని నింపడానికి ప్రతిభ పోటీలు ఉపకరిస్తాయని నడికూడ మండల విద్యాశాఖ అధికారి కే హనుమంతరావు తెలిపారు. సోమవారం రోజున మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో మండల స్థాయి పఠన,లిఖిత, గణిత విషయాలలో విద్యార్థులకు ప్రతిభ పోటీలను నిర్వహించారు. మండల స్థాయిలో నడికూడ, రాయపర్తి కాంప్లెక్స్‌ల పరిధిలోని అన్ని పాఠశాల విద్యార్థులు పోటీలలో పాల్గొన్నారు. విద్యార్థులకు పరీక్షలు నిర్వహించి, ఉపాధ్యాయులకు టిఎల్ఎం పోటీలు నిర్వహించారు. ఈ పోటీలకు నడికూడ తహసిల్దార్ జి నాగరాజు, సిఐ క్రాంతి కుమార్, ఎంపీడీవో చేతన్ రెడ్డి టిఎల్ఎం మేళాను తిలకించి ప్రశంసించారు. పోటీలకు ముఖ్యఅతిథిగా ఏపీసీ చైర్మన్ స్రవంతి, జడ్పీహెచ్ఎస్ రాయపర్తి ప్రధానోపాధ్యాయులు వేణుగోపాల స్వామి న్యాయ నిర్ణేతలుగా వ్యవహరించారు. ఈ కార్యక్రమంలో దొంతుల శ్రీనివాస్, శివ చేతన్, జయ, సుమలత, శ్రావణ్, శ్రీనివాస్ రెడ్డి వివిధ పాఠశాలల ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

# కోట గుళ్ళు ఆలయానికి నూనె వితరణ



**గణపవరం, ఫిబ్రవరి 24 (జనంసాక్షి):** కాకతీయుల కళాక్షేత్రం శ్రీ భవాని సహిత గణపేశ్వరాలయం కోటగుళ్ళ దేవాలయానికి గణపురం మండల కేంద్రానికి చెందిన నారగాని కవిత రవీందర్ గౌడ్ దంపతులు సోమవారం పర్వదినం సందర్భంగా నూనె క్యాన్‌ను అందజేశారు. ఈ సందర్భంగా స్వామివారికి రుద్రాభి, షేకం నిర్వహించారు. అనంతరం ఆలయ అర్చకులు జూలపల్లి నాగరాజు వారికి ఆశీర్వచనాలు తీర్థప్రసాదాలు అందజేశారు.ఆలయానికి నూనె క్యాన్ అందజేసిన రవీందర్ కవిత దంపతులకు కోటగుళ్ల పరిరక్షణ కమిటీ ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపింది.

## మండల స్థాయి పోటీలలో

# చర్లపల్లి విద్యార్థుల ప్రతిబ



**నడికూడ,(జనంసాక్షి):** హన్మకొండ జిల్లా నడి కుడ మండల స్థాయిలో నిర్వహించిన పఠన, లిఖిత, గణిత ప్రతిభ పాఠ వ పోటీలలో చర్లపల్లి ప్రాథమిక పాఠశాల వి ద్యార్థులు పాల్గొని తమ సత్తా చాటారు.మండల విద్యా శాఖ అధికారి హనుమంతరావు చేతులమీదుగా బహుమతి, సర్టిఫికెట్స్ అందుకోవడం జరిగింది. ఈ సందర్భంగా మండల విద్యాశాఖ అధికారి విద్యార్థులకు, ఉపాధ్యాయ బృందానికి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు అచ్చ సుదర్శన్, ఉపాధ్యాయులు బత్తుల రవీందర్, విద్యార్థులు జస్మిత, తనుశ్రీ,అఖిల,రితిక, హరిప్రియ, వశిష్ట భార్గవ, గగన్ వాల్మీకి, హిమాన్స్ రెడ్డి, హర్షిత్, అర్జున్ రెడ్డి, మన్విత్ పాల్గొన్నారు.

# నేడు డయల్ యువర్ డిఎం

**పరకాల, ఫిబ్రవరి 24 (జనంసాక్షి):** పరకాల ఆర్టీసీ డిపో పరిధిలో నేడు మంగళవారం రోజున డయల్ యువర్ డిఎం కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు పరకాల ఆర్టీసీ డిపో మేనేజర్ ఎం. రవిచందర్ తెలిపారు. మధ్యాహ్నం మూడు గంటల నుండి నాలుగు గంటల వరకు డిపో పరిధిలోని మండలాల ప్రజలు వ్యాపారస్తులు, ఉద్యోగులు, విద్యార్థులు వినియోగించుకోవాలని కోరారు. 9666919190 నెంబర్ కు ఫోన్ చేసి ఆర్టీసీ అభివృద్ధికి పలు సూచనలు, సలహాలు ఇవ్వవలసిందిగా కోరారు.

# ఉపాధి పనులను పరిశీలించిన డీఆర్డీఓ



**బెల్లంపల్లి, ఫిబ్రవరి 24, (జనంసాక్షి) :**బెల్లంపల్లి నియోజకవర్గం నెన్నెల మండలంలోని మన్నెగూడెం, నందులపల్లి గ్రామాల్లో సోమవారం డీఆర్డీఓ కిషన్ పర్యటించి ఉపాధి పనులను పరిశీలించారు. మన్నెగూడెం ప్రాథమిక పాఠశాల కాంపౌండ్ వాల్ నిర్మాణాన్ని పరిశీలించి సంతృప్తి వ్యక్తం చేశారు. నందులపల్లి గ్రామపంచాయతీలో ఉపాధి హామీ, ఇందిరా క్రాంతి పథకము సౌజన్యంతో నిర్మించిన నాటు కోళ్ల పెంపకం మదర్ యూనిట్ కేంద్రాన్ని, అజోల్ల పెంపకం నిర్మాణాలను పరిశీలించారు. లబ్ధిదారులైన స్వయం సహాయక సంఘం మహిళలతో ముచ్చటించారు. గ్రామంలో నిర్మించిన పశువుల షెడ్డును పరిశీలించి లబ్ధిదారులతో మాట్లాడి సంతృప్తి వ్యక్తం చేశారు. మండలంలోని మిగతా కాంపౌండ్ నిర్మాణాలను మెటీరియల్ పనులను మార్చి 10లోగా పూర్తి చేయాలని ఆదేశించారు. ఆయన వెంట ఎంపీడీవో దేవేందర్ రెడ్డి, మండల పంచాయతీ అధికారి శ్రీనివాస్, ఏపీఓ నరేష్, ఏపీఎం విజయలక్ష్మి, ఉపాధి హామీ సిబ్బంది,ఐకెపి సిబ్బంది పాల్గొన్నారు.

# సోన్‌లో దివ్యాంగులకు బస్ పాసులు అందచేత



**నిర్మల్ రూరల్, ఫిబ్రవరి24,(జనంసాక్షి) :** ఆర్టీసీ డిపోమేనేజర్ ప్రతిమా రెడ్డి ఆదేశమేరకు సోన్ మండలం సోన్ గ్రామ పంచాయితీ పరిధిలో అర్హులయినా 20 మంది దివ్యాంగులకు ప్రయాణములో 50% రాయితీతో కూడిన బస్ పాసులను ఆర్టీసీ బస్ పాస్ ఇంచార్జ్ ఎస్.రమేష్ సోమవారం అందచేశారు.ఈ బస్ పాసు ఉన్న దివ్యాంగులు పల్లెవెలుగు, ఎక్స్ ప్రెస్ మరియు డీలక్స్ బస్సులలో ప్రయాణంలో 50% రాయితితో ప్రయాణించవచ్చని ఆయన తెలిపారు.కార్యక్రమములో సోన్ మండల దివ్యాంగుల అధ్యక్షులు యాదగిరి,లింగన్న, మాదాపూర్ మహేందర్ పాల్గొన్నారు.

## శ్రీ కనకదుర్గమ్మ ఆలయ

# నిర్మాణానికి భక్తుల విరాళం



**మంగపేట,(జనంసాక్షి) :** మండలంలోని బోర్ నర్సాపూర్ గౌరారం వాగు ఒడ్డున వెలసిన శ్రీ కనకదుర్గమ్మ తల్లి ఆలయ నిర్మాణానికి సోమవారం మంగపేట మండల కేంద్రంలోని పొదుమూరుకు చెందిన జవంగుల చంద్రశేఖర్ (శ్రీ కనకదుర్గ అమ్మవారి విగ్రహ దాత) కుమారుడు జవంగుల రవీంద్ర -నాగ సరిత దంపతులు 5 వేల రూపాయలను అలాగే మంగపేట మండల నివాసి చెట్టి భాస్కర్ -ప్రవళిక దంపతులు 10వేల రూపాయలను అందజేసినట్లు ఆలయ ప్రధాన పూజారి మానుపల్లి వేణు తెలిపారు. ఇంకా ఆలయ నిర్మాణం పూర్తికానందున దయచేసి భక్తులు అమ్మవారి ఆలయ నిర్మాణానికి తమవంతుగా విరాళాలను అందజేయవలసిందిగా వేణు కోరారు.

# పంటలకు ఎలాంటి కరెంట్ సమస్య లేదు

◆ కాంగ్రెస్ బ్లాక్ అధ్యక్షులు సుంకరబోయిన మొగిలి



**కొత్తగూడ, ఫిబ్రవరి 24(జనంసాక్షి):** మహబూబాబాద్ జిల్లా కొత్తగూడ మండల కేంద్రంలో కాంగ్రెస్ పార్టీ ఉమ్మడి మండల బ్లాక్ అధ్యక్షులు సుంకరబోయిన మొగిలి మాట్లాడుతూ గతంలో కంటే ఎక్కువగా వ్యవసాయ బోరు వేసినారు పెద్ద మొత్తంలో వ్యవసాయ రంగం కూడా పెరిగింది.నాణ్యమైన విద్యుత్తు ప్రజా పాలనలో ఉచిత విద్యుత్తు ను అందిస్తున్నాము.కావాలనే టీఆర్ఎస్ పార్టీ కొందరు నాయకులు మంత్రి సీతక్క చేస్తున్న అభివృద్ధి పనులపై బురదజల్లే ప్రయత్నంలో భాగంగా ఇలాంటి చిల్లర పనులు చేస్తున్నారు.కొత్తగూడ గంగారం ఉమ్మడి మండలాల ప్రజలకు వ్యవసాయ రంగంలో ప్రధానంగా రెండు పంటలు పండాలని విద్యుత్ సౌకర్యం నిరంతరం ఉండాలని బత్తలపల్లి , కోమట్ల గూడెం, కామారంలో విద్యుత్ నూతన సబ్ స్టేషన్ ఏర్పాటు కోసం 133/ 33 కేవి మడగూడెంలో నూతనంగా సబ్ స్టేషన్ మంజూరు కోసం ప్రయత్నం చేస్తున్నారు.అనంతరం కాంగ్రెస్ మండల అధ్యక్షులు వజ్జ సారయ్య మాట్లాడుతూ ఏడాదిలోనే ఏజెన్సీ ప్రాంతమైన కొత్తగూడ గంగారం ఉమ్మడి మండలాలకు వెనుకబడిన ప్రాంతాలుగా గుర్తించి తక్కువ సమయంలోనే గిరిజనులకు గిరిజన నేతరుల అభివృద్ధి దృష్టి పెట్టుకొని రెండు ప్రాంతాలను సస్యశ్యామలంగా ఉండుట కోసం రహదారులన్నీ పూర్తిస్థాయిలో అభివృద్ధి బాటలో ఉండాలని కంకణ బద్ధులై వందల కోట్ల నిధులు తెచ్చి ఈ ప్రాంతాలకు నిస్వార్ధంగా నిధులు తెచ్చిన ఘనత మంత్రి సీతక్క కు దక్కుతుంది అని అన్నారు.ప్రజా ప్రభుత్వం ప్రజల కోసం పని చేస్తుందని ఈ ప్రభుత్వం ప్రజల ప్రభుత్వం అని అన్నారు.

# ఎస్సారెస్పీ కాల్వను సందర్శించిన మండల అధ్యక్షులు

**పర్వతగిరి,ఫిబ్రవరి 24,(జనంసాక్షి) :** సోమవారం రోజు పర్వతగిరి మండలంలోని కొంకపాక గ్రామంలో రైతులు,కాంగ్రెస్ పార్టీ నాయకులతో కలిసి చెరువులోకి వచ్చే ఎస్సారెస్పీ కెనాల్ ను పరిశీలిస్తున్న మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు జాటోత్ శ్రీనివాస్ నాయక్. రైతులు ఆనందంతో ఉండాలనే ఉద్దేశంతో ప్రజా ప్రభుత్వం రైతులకు ఎస్సారెస్పీ కెనాల్ ద్వారా చెరువులు నింపడం జరుగుతుందని శ్రీనివాస్ నాయక్ అన్నారు. ఈ ప్రాంత శాసనసభ్యులు కేఆర్ నాగరాజు రైతుల కోసం ఇరిగేషన్ ఎస్ఆర్ఎస్పి అధికారులతో నిరంతరం మాట్లాడుతూ రైతులకు ఎటువంటి ఇబ్బంది కలగకుండా అధికారులకు ఆదేశాలు జారీ చేస్తూ రైతుల కోసమే పనిచేస్తున్న నాయకుడు కె ఆర్ నాగరాజు. కొంతమంది టిఆర్ఎస్ పార్టీ నాయకులు ఎస్సారెస్పీ నీళ్లు రావడం లేదు రైతులు ఇబ్బందులు పడుతున్నారని చౌకబారు విమర్శలు చేస్తున్నారని ఆ విమర్శలను ఎవరు నమ్మొద్దని శ్రీనివాస్ నాయక్ అన్నారు.ప్రజా ప్రభుత్వంలో ఈ ప్రాంత రైతులకు ఎటువంటి ఇబ్బంది లేకుండా ప్రజా ప్రభుత్వం పని చేస్తుందని రైతులకు అండగా నిలబడతామని ప్రతి చెరువులో ఎస్సారెస్పీ ద్వారా నీళ్లు వచ్చే విధంగా పనిచేస్తామని ప్రతి ఎకరానికి నీరు అందించడమే కాంగ్రెస్ పార్టీ ప్రజా ప్రభుత్వం లక్ష్యమని శ్రీనివాస్ నాయక్ అన్నారు. ఈ కార్యక్రమంలో కొంకపాక గ్రామ పార్టీ అధ్యక్షుడు పాషా,సీనియర్ నాయకులు చంద్రరావు, సంపత్ గౌడ్,గ్రామ రైతులు కాంగ్రెస్ పార్టీ నాయకులు పాల్గొన్నారు.

# దళితుల భూములకు రక్షణ కల్పించాలి

◆ తడికల శివకుమార్



**వాజేడు,(జనంసాక్షి) :** దళితుల భూములకు ప్రభుత్వ రెవిన్యూ యంత్రాంగం రక్షణ కల్పించాలని బహుజన్ సమాజ్ పార్టీ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ఇన్ చార్జ్,భద్రాచలం నియోజకవర్గ అదనపు ఇన్ చార్జ్ తడికల శివకుమార్ అన్నారు.ఆదివారం వాజేడు మండలంలోని పలు పార్టీ కార్యక్రమాలకు హాజరయ్యేందుకు వాజేడు వచ్చిన ఆయనకు అరుణాచల పురం దళితులు వాజేడు మండలంలో అరుణాచల పురం రెవెన్యూ పరిధిలో సర్వే నెంబర్ 21 లోగల 8.60 తమ భూమిని కొందరు ఆక్రమించేందుకు ప్రయత్నం చేస్తున్నారని అడిగితే మేం ఆదివాసులమని బెదిరిస్తున్నారని అందుకు రెవిన్యూ సర్వేయర్ మద్దతుగా నిలుస్తున్నాడని ఫిర్యాదు చేశారు. ఈ విషయమై సంఘటనా స్థలానికి స్వయంగా పార్టీ శ్రేణులతో కలిసి వెళ్లి పరిశీలించి న బిఎస్పీ జిల్లా ఇన్ చార్జ్ ఆ విషయాను సారమై సోమవారం పత్రికా ప్రకటన చేస్తూ తక్షణమే బాధిత దళిత కుటుంబ సభ్యుల వ్యవసాయ భూమికి రక్షణ కల్పించాలని కోరారు,ఆక్రమించేందుకు ప్రయత్నం చేసిన సదరు వ్యక్తులపై పోలీసు లు కేసులు నమోదు చేయాలని ఆయన డిమాండ్ చేశారు.భారత రాజ్యాంగం లోని ఆర్టికల్ 14,16,17,21 ప్రాథమిక హక్కుల ప్రకారం ,అసైండ్ మెంట్ ల్యాండ్ యాక్ట్ ప్రకారం దళితుల కు అంటరానితనం నిర్మూలన కొరకు కేటాయించ బడిన భూములను ప్రయివేటు వ్యక్తులకు అధికారులు ధారాదత్తం చేస్తుంటే చూస్తూ ఊరుకోమని హెచ్చరించారు. దళితులైన సప్పిడి సమ్మయ్య తండ్రి పేరు రామయ్య,సప్పిడి రాంబాబు తండ్రి రామయ్య,కుమ్మరి సారమ్మ భర్త ఏసు,సప్పిడి సాంభ శివరావు తండ్రి సమ్మయ్య,సప్పిడి నాగరాజు తండ్రి ముత్తయ్య అను వ్యక్తుల సాగులో ఉన్న సర్వే నంబర్ 21 విస్తీర్ణం 8.60 సెంట్లు గల సాగు భూమిని ఆక్రమించేందుకు ప్రయత్నం చేసిన మరో వ్యక్తి ,అందుకు సహకరించేలా వ్యవహరించిన సర్వేయర్‌పై మండల తహసీల్దారు విచారణ జరిపి తగు శాఖాపరమైన చర్యలు తీసుకోవాలని అన్నారు.లేని ఎడల బాధిత ప్రజలతో కలిసి ఆందోళన కార్యక్రమాలు నిర్వహిస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో భద్రాచలం నియోజకవర్గ అధ్యక్షుడు కొండా చరణ్, నియోజకవర్గ ఉపాధ్యక్షుడు వాజేడు మండల ఇన్ చార్జ్ కుమ్మరి రాంబాబు,నియోజకవర్గ సోషల్ మీడియా ఇన్ చార్జ్ జనగం కేశవ్ రావు, సప్పిడి సాంబశివరావు, రాంబాబు, బాబు, ఏసు పాల్గొన్నారు.

# విద్యుత్‌ను పొదుపుగా వాడుకోవాలి

◆ ట్రాన్స్ కో నర్సంపేట డి.ఈ తిరుపతి ◆ విద్యుత్ శాఖ ఆధ్వర్యంలో పొలంబాట కార్యక్రమం



**వరంగల్ ప్రతినిధి, ఫిబ్రవరి 24 (జనంసాక్షి) :** వ్యవసాయం కోసం ఉపయోగించే విద్యుత్ ను పొదుపుగా వాడుకోవాలని నర్సంపేట డివిజనల్ ఇంజనీర్ తిరుపతి అన్నారు. విద్యుత్ శాఖ దుగ్గొండి అసిస్టెంట్ ఇంజనీర్ రామ్మూర్తి ఆధ్వర్యంలో విద్యుత్ శాఖ - పొలంబాట కార్యక్రమం వరంగల్ జిల్లా దుగ్గొండి మండలంలోని మల్లంపల్లి గ్రామంలో నిర్వహించారు.ఈ సందర్భంగా గ్రామంలో గల వ్యవసాయ ట్రాన్స్ ఫార్మర్స్ వద్ద రైతులకు అవగాహన కార్యక్రమం చేపట్టారు. ముఖ్య అతిథిగా పాల్గొన్న నర్సంపేట డి.ఈ తిరుపతి మాట్లాడుతూ వేసవికాలం దృశ్యా విద్యుత్తు హెచ్చుతగ్గులు లేకుండా వ్యవసాయ మోటార్స్ వద్ద కెపాసిటర్స్ ఏర్పాటు చేసుకోవాలని కోరారు.ట్రాన్స్ ఫార్మర్స్ వద్ద అధికంగా మోటార్లు వాడకుండా లిమిట్ గా సరిచూసుకోవాలని పేర్కొన్నారు.ఎలాంటి సమస్యలు వచ్చిన వెంటనే స్థానిక విద్యుత్ అధికారులకు ఫిర్యాదు చేయాలని డి.ఈ తిరుపతి తెలియజేశారు.ఏడిఈ లక్ష్మణ్,వర్క్ ఇన్స్పెక్టర్ జోగారావు,లైన్ మెన్ వీరస్వామి,సిబ్బంది రాము,కుమారస్వామి,గణేష్,రైతులు కక్కెర్ల శ్రీనివాస్,పాండవుల రామకృష్ణ,కక్కెర్ల రాజు నాగవల్లి వాసుదేవారెడ్డి,రమేష్,లక్ష్మణ్,రాజు,రవి,రమేష్ పలువురు పాల్గొన్నారు.

# నిరుపేద కుటుంబానికి ఆర్థిక చేయూత



**పాలకుర్తి, ఫిబ్రవరి 24 (జనంసాక్షి) :** మండలంలోని వల్మిడి గ్రామానికి చెందిన దండెంపల్లి నర్సయ్య ఇటీవల మరణించాడు. మృతునికి నలుగురు కూతుర్లు ఉండగా, గుంట భూమి లేని నిరుపేద కుటుంబంగా భావించి, వల్మిడి గ్రామస్తుల సహకారంతో పాటుగా మహాత్మా హెల్పింగ్ హ్యాండ్ వ్యవస్థాపకులు గంట రవీందర్ సహాయంతో రూ, 42వేలు బాధిత కుటుంబానికి సోమవారం అందజేశారు. ఈ సందర్భంగా మహాత్మ హెల్పింగ్ హాండ్స్ వ్యవస్థాపకులు గంట రవీందర్ మాట్లాడుతూ నిరుపేదలకు సహాయం చేయడంలోనే నిజమైన తృప్తి ఉంటుందన్నారు, మృతుని కుటుంబాన్ని ఆదుకునేందుకు దాతలు ముందుకు రావాలని కోరారు.

# మహాశివరాత్రి బ్రహ్మోత్సవాలకు ఆహ్వానం



**పాలకుర్తి, ఫిబ్రవరి 24 (జనంసాక్షి) :** ఈ నెల 26న మహా శివరాత్రి పర్వదినాన్ని పురస్కరించుకొని జిల్లాలోని పాలకుర్తి నియోజకవర్గ పరిధిలోని సోమేశ్వరాలయంలో మహా శివరాత్రి బ్రహ్మోత్సవాలు జరగనున్న నేపథ్యంలో సోమవారం సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయంలోని కలెక్టర్ ఛాంబర్‌లో ఆలయ ఈఓ మోహన్ బాబు, అర్చకులు డీవీఎస్ శర్మ, సూపరింటెండెంట్ వెంకటయ్యలు జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్‌ను మర్యాదపూర్వకంగా కలిసి శాలువాతో సత్కరించి, మహా శివరాత్రి బ్రహ్మోత్సవాల ఆహ్వాన పత్రికను అందజేశారు. ఈ కార్యక్రమంలో జనగాం, స్టే ఘనపూర్ ఆర్డీవోలు గోపీరాం, డీఎస్ వెంకన్న, తదితరులు పాల్గొన్నారు.

# శ్రీపాద ట్రస్ట్ చైర్మన్ దుద్దిల్ల శీను బాబు జన్మదిన వేడుకలు



**కాళేశ్వరం, ఫిబ్రవరి 24,(జనంసాక్షి) :** మహాదేవపూర్ మండలం కాళేశ్వరంలో శ్రీపాద ట్రస్ట్ చైర్మన్ దుద్దిళ్ల శ్రీనుబాబు జన్మదిన వేడుకలు స్థానిక ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో నిర్వహించారు. మహాదేవపూర్ మండలం కాళేశ్వరం ప్రభుత్వ ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో రోగులకు బ్రెడ్ మరియు ఫ్రూట్స్ పంపిణీ చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో కాళేశ్వరం మాజీ ఎంపీటీసీ రేవెల్లి మమత నాగరాజు, జిల్లా కాంగ్రెస్ పార్టీ నాయకులు కామిడి శ్రీనివాస్ రెడ్డి, గండెసిరి సత్యనారాయణ, మహాదేవపూర్ బ్లాక్ కాంగ్రెస్ ప్రధానకార్యదర్శి మెంగాని అశోక్ , గ్రామ శాఖ ఉపాధ్యక్షుడు షేక్ బాబా, సీనియర్ కాంగ్రెస్ నాయకులు షకీల్, గండెసిరి మధుసూదన్, తునూరి సంతోష్, ఇమ్రాన్, కావేరి రామకృష్ణ పాల్గొన్నారు.

# చిన్న కాళేశ్వరం ప్రాజెక్టుకు భూసేకరణ



**కాటారం ఫిబ్రవరి 24 (జనంసాక్షి):** జయశంకర్ భూపాలపల్లి జిల్లా కాటారం మండల పరిధిలోని గ్రామాలలో డిప్యూటీ కలెక్టర్, భూసేకరణ అధికారి మయాంక్ సింగ్, కాటారం తహసీల్దార్ నాగరాజు మరియు సంబంధిత అధికారుల బృందం జాదరావుపేట వీరాపూర్ గ్రామపంచాయతీలలో గ్రామసభలను నిర్వహించారు.ఈ సమావేశంలో చిన్న కాళేశ్వరం ప్రాజెక్ట్‌లో భాగంగా వీరాపూర్ చెరువు విస్తరణ కోసం జాదరావు పేటలో ప్రతిపాదిత 0-11 గుంటల భూమి, వీరాపూర్‌లో 22 ఎకరాల 4 గుటల భూమి సేకరణపై గ్రామసభలు నిర్వహించారు.ఈ సందర్భంగా ప్రాథమిక నోటిఫికేషన్ చదివి వినిపించడంతో పాటు, ప్రాజెక్ట్ ప్రభావిత రైతుల నుండి అభ్యంతరాలను స్వీకరించారు. సంబంధిత అధికారులకు రైతుల అభ్యంతరాలను పరిశీలించి, పరిష్కార చర్యలు తీసుకునే విధంగా సూచనలు అందించారు.

# ఘనంగా కాల్వగడ్డ శివాలయ ద్వితీయ వార్షికోత్సవం



**నిర్మల్,బ్యూరో,ఫిబ్రవరి24,(జనంసాక్షి) :** పట్టణంలోని కాల్వ గడ్డ శివాలయ ద్వితీయ వార్షికోత్సవం సోమవారం ఘనంగా నిర్వహించారు .వేద పండితులు గుణవంతరావ్ జోషి, ఆలయ పూజారి సిరిగ నరేందర్ ల ఆధ్వర్యంలో ఉదయం 5 గంటల 30 నిమిషాలకు నుండి రుద్రాభిషేకం అభిషేకం హెూమం పూజ, కార్యక్రమాలు,నిర్వహించారు. మందిరాన్ని విద్యుత్ దీపాలు,వివిధ రకాల పూల మాలలతో అలంకరణ చేశారు. ఉదయం నుండి భక్తులు ప్రత్యేక పూజలు నిర్వహించారు, అనంతరం ఆలయానికి విచ్చేసిన భక్తులకు అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో 25 వ వార్డు మాజీ కౌన్సిలర్ ఎడపల్లి నరేందర్ ,ఆలయ కమిటీ చైర్మన్ రేకుల అశోక్ ఈదన్న గారి రాజేశ్వర్,ఆకుల అశోక్, తోట రమేష్, పతికె శేఖర్, దినేష్, రవి ,దేవేందర్ నర్సారెడ్డి, గోపాల్ కిషన్ ఆలయ కమిటీ సభ్యులు శ్రీ విశ్వేశ్వర ఆంజనేయ యూత్ కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

# నిరుద్యోగుల సమస్యలపై పోరాడే వ్యక్తిని గెలిపించండి : పీక కిరణ్



**కాటారం, ఫిబ్రవరి 24, (జనంసాక్షి) :** ఈనెల 27న జరగనున్న పట్ట బద్రుల ఎన్నికలలో నిరుద్యోగ సమస్యలపై పోరాడే వారినే గెలిపించాలని సామాజిక కార్యకర్త పీక కిరణ్ కోరారు. సోమవారం మండల కేంద్రంలో నిర్వహించిన విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ పట్టభద్రుల ఎన్నికలలో కరీంనగర్- నిజామాబాద్- ఆదిలాబాద్- మెదక్ జిల్లాల ఎమ్మెల్సీ ఎన్నికల జరగబోతున్న సందర్భంగా పట్టబద్రుల సమస్యల పై పోరాడేవారిని, పట్టభద్రల నిరుద్యోగులకు అండగ ఉండేవారిని గెలిపించాలని కోరారు . కాటారం సబ్ డివిజన్ నియోజకవర్గంలోని పట్టభద్రులందరూ ఏకం కావాలని అన్నారు. అగ్రవర్ణాలకు,అణగారిన వర్గాలకు జరుగుతున్న పోరాటంగా ఎన్నికలను గుర్తించాలని అన్నారు. విద్యా వ్యాపార రంగాలలో కోట్ల రూపాయల దండుకున్న దళారులు ఓట్ల కోసం తిరుగుతున్నారని, పట్టభద్రులు అప్రమత్తంగా ఉండాలని పిలుపునిచ్చారు. అపారమైన విద్యావేత్తను , జ్ఞానిగా పేరన్న వారిని మాత్రమే గెలిపించాలని వారు స్పష్టం చేశారు. విద్యను వ్యాపారం చేసే వారు ఎమ్మెల్సీగా గెలిస్తే చదువుకునే పరిస్థితులు ఇక ఉండవ్ అన్నారు. విద్యావ్యవస్థను బలోపేతం చేసేవారిని, నిరు ద్యోగులకు వివిధ ఉద్యోగాలకు ఉచిత కోచింగ్ సెంటర్లను, జాబ్ మేళలను ఏర్పాటు చేయాలన్నారు. పట్టభద్రులైన ప్రయివేట్ ఉద్యోగుల ప్రాధమిక అవసరలైన కనీసం వేతనం, ఉద్యోగ, ఆరోగ్య భద్రత కల్పించే వారిని ఎన్నుకోవల్సిన అవసరం ఉందన్నారు.నీతికి నిజాయ తికికట్టు బడి ఉండే వారికీ ఓటు వేయాలని ప్రతి ఒక్కరు ఓటు ఉన్న వారు ఫిబ్రవరి 27న ఓటు హక్కు వినియిగించుకోవాలి అని పీక కిరణ్. పటభద్రుల ఓటర్స్ కు పిలుపునిచ్చారు.

# కుటుంబ భరోసా చెక్కు పంపిణీ



**బెల్లంపల్లి, ఫిబ్రవరి 24, (జనంసాక్షి)** :తెలంగాణ రాష్ట్ర ఫోటో వీడియో గ్రాఫర్ల సంఘం తరపున ప్రవేశ పెట్టిన కుటుంబ భరోసా చెక్కును సోమవారం బాధిత కుటుంబానికి అందజేశారు. బెల్లంపల్లి పట్టణానికి చెందిన అడిచర్ల మహేష్ గత ఏడాది ఆగస్టు 27న అనారోగ్యంతో మరణించాడు. అనారోగ్యంతో మరణించి న మహేష్ కుటుంబ భరోసా పథకంలో సభ్యునిగా ఉండటం వల్ల అతనికి తెలంగాణ రాష్ట్ర ఫోటో వీడియో గ్రాఫర్ల సంఘం కుటుంబ భరోసా పథకం నుంచి లక్ష అరవై వేల రూపాయలు మంజూరు అయ్యాయి. బెల్లంపల్లి మండల యూనియన్ నుంచి 30 వేల రూపాయలు జమ చేసి మొత్తం లక్ష తొంబై వేల రూపాయలను చెక్కు రూపంలో బెల్లంపల్లి ఫోటో వీడియో గ్రాఫర్ల సంఘం అధ్యక్షుడు ఆకుల వేణు అందజేశారు. ఈకార్యక్రమంలో ఉపా ధ్యక్షులు ఉదయ్ కుమార్, మాజీ రాష్ట్ర ఉపాధ్యక్షుడు వడ్లకొండ కనకయ్య, మాజీ రాష్ట్ర కార్య దర్శి అప్పాసు రామన్న, జిల్లా ఇంచార్జి అధ్యక్షుడు నల్ల సతీష్, మాజీ గౌరవ సలహాదారులు కాంపెల్లి శంకర్ బాబు, ఆకునూరి రాజ్ కుమార్, బెల్లంపల్లి మండల ప్రధాన కార్యదర్శి కాంపెల్లి విజయ్ కుమార్, కోశాధికారి మడుపు విక్రమ్, వర్కింగ్ ప్రెసిడెంట్ నస్పూరి సందీప్, కార్యవర్గ సభ్యులు, యూనియన్ సభ్యులు పాల్గొన్నారు.

# ఘనంగా దుద్దిళ్ళ శ్రీను బాబు జన్మదిన వేడుకలు

◆ **50 కేజీల కేక్ కట్ చేసిన కాంగ్రెస్ నాయకులు**



**కాటారం, ఫిబ్రవరి 24, (జనంసాక్షి) :** దుదిల్ల శీను బాబు జన్మదిన వేడుకలను కాటారం మండల కేంద్రంలోని అంబేద్కర్ కు కూడలిలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు వేమునూరి ప్రభాకర్ రెడ్డి , యూత్ కాంగ్రెస్ నాయకుల ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. 50 కేజీల కేకును కట్ చేసి సంబరాలు నిర్వహించారు. ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ శ్రీపాదరావు ఆశా సాధన కొరకు శ్రీను బాబు నిరంతర కృషి చేస్తున్నారని తెలిపారు. ప్రజలకి అనునిత్యం అందుబాటులో ఉంటూ ప్రజల సమస్యలను తీరుస్తూ ఆపద్బాంధవుడిగా ప్రజల హృదయాలలో శాశ్వతంగా నిలిచిన మహోన్న వ్యక్తి శీను బాబు అని కొనియాడారు. మంథని ప్రజల శ్రేయసే గేయంగా భావించి వారి జీవితాలు వెలుగు నింపడానికి అనునిత్యం కృషి చేస్తున్నారని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ తెప్పెలా దేవేందర్ రెడ్డి, అంగజాల అశోక్ కుమార్, యూత్ కాంగ్రెస్ నాయకులు కదారి విక్రమ్, కోడి రవికుమార్, కామిడీ వెంకట్ రెడ్డి, మాజీ ఉప సర్పంచ్ నాయిని శ్రీనివాస్, కొట్టే ప్రభాకర్, మైనార్టీ సెల్ మండల అధ్యక్షులు అమీర్, , ఎనగంటి తిరుపతి రెడ్డి, తిరుపతిరెడ్డి, మొగిలి రాజకుమార్, ఆత్మకూరి కుమారి యాదవ్ తదితరులు పాల్గొన్నారు..

# కాళేశ్వరం గోదావరిలోపడి వృద్ధుడు మృతి



**మహదేవపూర్,ఫిబ్రవరి 24 (జనంసాక్షి) :**కాళేశ్వరం గోదావరిలో స్నానం చేయడానికి వచ్చి ప్రమాదవశాత్తు గోదావరిలో పడి వృద్ధుడు మృతి. మృతుడు పంజాల రామన్న 75 సంవత్సరాలు తండ్రి పోషాలు కులం గౌడ్ గ్రామం నవాబుపేట చిట్యాల మండలం జయశంకర్ భూపాలపల్లి జిల్లాకు చెందిన అను అతను తన కుటుంబ సభ్యులతో పలుమార్లు కాళేశ్వరం పుణ్య స్థానానికి వెళ్దామని చెప్పినాడని అయితే తనఆరోగ్యం బాగాలేనందున వారు నిరాకరించడంతో ఆ క్రమంలో 23 రోజున ఉదయం 8:30 నిమిషాలకు ఇంటిలోని కుటుంబ సభ్యులకు చెప్పకుండా కాళేశ్వరం వచ్చి గోదారి నదిలో స్నానం చేయడానికి వచ్చి ప్రమాదవశాత్తు గోదావరిలో పడి చనిపోవడం జరిగింది. ఇట్టి సంఘటన కాళేశ్వరం పోలీసులు 24 సోమవారం ఉదయం వారి కుటుంబ సభ్యులకు తెలపగా వారి కుటుంబ సభ్యులు కాళేశ్వరం వచ్చి గోదారినదిలో పడి ఉన్న శవమును గుర్తించి తదుపరి చర్య నిమిత్తము ఫిర్యాదు చేయడం జరిగింది. ఇట్ట విషయంపై కాళేశ్వరం ఎస్సై కేసునమోదు నమోదు చేయడం జరిగిందని తేలిపారు.

# శ్రీ సంత్ సేవాలాల్ మహరాజ్ అడుగుజాడల్లో నడవాలి

◆ **జిల్లా కలెక్టర్ రాజర్షి షా**

◆ **ఐటిడిఏ ప్రాజెక్టు అధికారి ఖుష్బూ గుప్తా**



**అదిలాబాద్ ప్రతినిధి, (జనంసాక్షి,) :** సేవలాల్ జీవితచరిత్ర ప్రతి ఒక్కరికి అచరణీయమని జిల్లా కలెక్టర్ రాజర్షి షా అన్నారు. శనివారం రాంలీలా మైదానంలో సంత్ శ్రీ సేవాలాల్ మహారాజ్ 286 వ జయంతిని అధికారికంగా నిర్వహించారు. ఈ వేడుకల్లో జిల్లా కలెక్టర్ ఐటీడీఏ పీఓతో కలిసి ముఖ్య అథితిగా హాజరై బోగ్ బండార్ నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్, బంజారా నృత్యం చేశారు .సాంప్రదాయ దుస్తులలో మహిళలు, యువతులతో కలిసి ఐటీడీఏ పీఓ సాంప్రదాయ దుస్తులు ధరించి నృత్యాలు చేయడం ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది. కలెక్టర్తో పాటు కార్యక్రమంలో బంజార సేవ సంఘం జాతీయ అధ్యక్షుడు అమర్ సింగ్ తిలవత్, ఉత్సవ కమిటి అధ్యక్షుడు రాథోడ్ భీంరావ్, గజానంద్, పవన్నాయక్, జాదవ్ బలిరాం, అదే మనజీ, శివలాల్ నాయక్, సురేష్ రాథోడ్ తదితరులున్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ రాజర్షి షా మాట్లాడుతూ సమాజంలో ప్రతి మనిషి సమానమని ఏండ్ల క్రితమే సంత్ సేవాలాల్ తెలిపారన్నారు. సేవ గుణంతో అందరిని అక్కున చేర్చుకున్న మహానీయుడని కొనియాడారు. ఆయన జీవితచరిత్రను నేటి తరం వారు తెలుసుకుంటు కమ్యూనిటికి సంబంధం లేకుండా సేవ చేస్తే సమాజంలో ఉన్న కష్టాలు తొలుగుతాయన్నారు. ఆయన చూపిన మార్గం ద్వారా రాజ్యాంగంలో పలు ఆర్టికల్స్ ఉన్నాయని, స్వతంత్ర్యం కూడా అహింస మార్గం ద్వారానే సిద్దించిందన్నారు. సేవాలాల్ సుక్తులను అన్ని వర్గాల వారు అచరించాలని ఈ సందర్భంగా కలెక్టర్ కోరారు. అనంతరం ఐటిడిఎ పిఓ మాట్లాడుతూ 286 వ శ్రీ సంత్ సేవాలాల్ జయంతి వేడుకలు ఎంతో ఘనంగా నిర్వహించడం అభినందనీయమన్నారు.సంత్ సేవాలాల్ మహారాజ్ ఆశయాలను, వారి జీవిత చరిత్రను ప్రతి ఒక్కరు ఆదర్శంగా తీసుకొని జీవితంలో భారత పౌరులుగా ఉన్నత స్థాయికి ఎదగాలని, ముఖ్యంగా ఆర్థికంగా ఎదగాలంటే ఎటువంటి చెడు వ్యసనాలకు గురికాకుండా మంచి మార్గంలో నడవాలని అన్నారు. సంత్ సేవాలాల్ యావత్ జాతికి కూడా ఆయన మార్గదర్శకమని అన్నారు. ముఖ్యంగా పేద స్థితి నుండి ఉన్నత స్థాయికి ఎదగాలంటే తర తరాలు మార్చేది చదువు ఒక్కటే అని జీవితంలో మంచిగా చదువుకొని ఉన్నత స్థాయికి ఎదిగి నలుగురికీ ఆదర్శప్రాయంగా నిలవాలని, చెడు వ్యసనాలకు దూరంగా ఉండాలని అన్నారు.

# ములుగులో ఘనంగా సబ్ రిజిస్టర్ జన్మదిన వేడుకలు



**ములుగు ప్రతినిధి, ఫిబ్రవరి 25, (జనంసాక్షి) :** ములుగు సబ్ రిజిస్టర్ దిలీప్ చంద్ర గోపాల్ 47వ, బర్త్ డే సందర్భంగా బర్త్ డే శుభాకాంక్షలు తెలియజేసి ఘనంగా సన్మానించిన డాక్యుమెంట్ రైటర్స్ అసోసియేషన్ ములుగు జిల్లా గౌరవాధ్యక్షులు ముంజల బిక్షపతి గౌడ్, అనంతరం డాక్యుమెంట్ రైటర్స్ అసోసియేషన్ గౌరవాధ్యక్షులు ముంజల బిక్షపతి గౌడ్ మాట్లాడుతూ, దిలీప్ చంద్ర గోపాల్ సబ్ రిజిస్టర్ అధికారి క్రమ పద్ధతిగా నిత్యం ప్రజలకు అందుబాటులో ఉండి సేవ చేస్తున్నారని ముంజల అన్నారు. నిస్వార్ధంగా క్రమశిక్షణకు మరో పేరు దిలీప్ చంద్ర గోపాల్ అని ముంజల అన్నారు. ప్రభుత్వ అధికారి నిత్యం సమయపాలన పాటిస్తూ ప్రభుత్వానికి ఆదాయం సమకూరుస్తూ నిత్యం సేవ చేస్తున్న గొప్ప అధికారి దిలీప్ చంద్ర గోపాల్ అని ముంజల అన్నారు.

# మాధవరావుపల్లిలో ఘనంగా గ్రామదేవతల తిరుగువారం

◆ **పూజలు నిర్వహించినగణపురం ఎస్ఐ**






**గణపురం, ఫిబ్రవరి 24 (జనంసాక్షి):** మండలంలోని మాధవరావుపల్లి కాలనీలో గ్రామ దేవతల తిరుగువార కార్యక్రమాన్ని శుక్రవారం కాలనీవాసులు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా గణపురం ఎస్ఐ రేఖ అశోక్ గ్రామదేవతల వద్ద పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా వేద పండితులు గోవర్ధన వెంకటాచార్యులు శాస్త్రోక్తంగా పూజలు నిర్వహించి కాలనీ వాసులకు ఆశీర్వచనాలు అందజేశారు. ఈ కార్యక్రమంలో కమిటీ సభ్యులు దుగ్యాల లక్ష్మణ్ రావు, ప్రభాకర్ రెడ్డి, చెవ్వ రాజు,తేలు కనకయ్య, జిట్టబోయిన సదయ్య, కొండూరి కనకరాజు , చిత్తారి అశోక్, నార్లాపురం శ్రీనివాస్ ,తదితర గ్రామ పెద్దలు కాలనీవాసులు పాల్గొన్నారు.

# శివరాత్రికి ముస్తాబైన ధర్మ రావు పేట ఉమామహేశ్వర శివాలయం



**గణపురం, ఫిబ్రవరి 24 (జనంసాక్షి):** మండలంలోని ధర్మారావుపేట గ్రామంలో శ్రీ ఉమామహేశ్వర దేవాలయం కొత్త రంగులతో శివ కళ్యాణ మహోత్సవానికి సిద్ధంగా ఉందని ఉమా మహేశ్వర సేవ సమితి అధ్యక్షులు ఆకుల సుభాష్ తెలిపారు. 26 02 2025 బుధవారం రోజున ప్రధానార్చకులు శ్రీ లంకా రాజేశ్వరరావు శర్మ గారు ఉదయము 6 గంటలకు గణపతి పూజతో ప్రారంభమై స్వామివారికి అభిషేకాలు అర్చనలు సాయంకాలం 6 గంటలకు విగ్రహ దాతలు పూజారి చంద్రకళ స్వామి దంపతులతో గ్రామ భక్తుల సామూహిక కళ్యాణ మహోత్సవం జరుపుతారు.రాత్రి పది గంటలకు రుద్రభిషేకం రాత్రి 12 గంటల తర్వాత మహాన్యాసంతో కార్యక్రమాలు జరుగుతాయి. ఈ యొక్క కార్యక్రమాలకు పరిసర ప్రాంతా గ్రామపంచాయతీలు నగరంపల్లి బసవరాజు పల్లి గొల్లపల్లి పరశురాంపల్లి వెంకటేశ్వర్ల పల్లి గ్రామాల భక్తజనులు శివ కళ్యాణ మహోత్సవానికి అధిక సంఖ్యలో వచ్చి స్వామివారి కళ్యాణ మహోత్సవంలో పాల్గొని తరింపగలరని కోరుచున్నాము. ఉమామహేశ్వర సేవా సమితి ఆధ్వర్యంలో జరిగే ఈ కార్యక్రమాలు అందరి సహకారాలతో విజయవంతంగా ముందుకు సాగాలని మనస్ఫూర్తిగా కోరుకుంటున్నాం.

# శివరాత్రి ఉత్సవాలకు కాళేశ్వరం ముస్తాబు




కాళేశ్వరం, ఫిబ్రవరి 24,(జనం సాక్షి) : జయశంకర్ భూపాలపల్లి జిల్లాలో దక్షిణ కాశీగా ప్రసిద్ధి చెందిన కాళేశ్వరం శైవ క్షేత్రం 'మహా శివరాత్రి' ఉత్సవాలకు ముస్తాబైంది.క్షేత్రంలో కొలువైన కాళేశ్వర ముక్తీశ్వర స్వామి ఆలయంలో నేటి (మంగళవారం ) నుండి ఈ నెల 27 వరకు మూడు రోజుల పాటు జరిగే మహా శివరాత్రి ఉత్సవాలను వైభవోపేతంగా నిర్వహించేందుకు అధికారులు సర్వం సిద్ధం చేశారు.క్షేత్రంలో ఈ నెల 7 నుండి 9 వరకు నిర్వహించిన మహా కుంభాభిషేకం ఘట్టాన్ని విజయవంతంగా నిర్వహించిన రీతిలో మహా శివరాత్రి ఉత్సవాలను వైభవోపేతంగా నిర్వహించేందుకు తగిన ఏర్పాట్లు చేశారు.మహా శివరాత్రి ఉత్సవాల సందర్భంగా తెలుగు రాష్ట్రాలతో పాటు పొరుగులోని మహారాష్ట్ర,ఛత్తీస్ గడ్ ప్రాంతాల నుండి క్షేత్రానికి భారీ సంఖ్యలో భక్తులు తరలి రానున్నట్లు అధికారులు భావిస్తున్నారు. నేటి నుండి ప్రారంభమయ్యే శివరాత్రి ఉత్సవాల సందర్భంగా మంగళవారం ఉదయం 10 గంటలకు గణపతి పూజతో ప్రారంభించి మూడు రోజుల పాటు ఉత్సవాలు కొనసాగనున్నాయి. మహా శివరాత్రి పర్వదినం సందర్భంగా ఈ నెల 27 ( రేపు) బుధవారం రోజున సాయంత్రం 4:35గంటలకు ఆలయ అర్చక బృందం ఆధ్వర్యంలో శివ కల్యాణం,అర్ధరాత్రి 12 గంటలకు లింగోద్భవ పూజలు నేత్రపర్వంగా కొనసాగనున్నాయి.శివరాత్రి పర్వ దినం సందర్భంగా ఆలయంలో జాగరణ నిర్వహించే భక్తులకు కాలక్షేపం కోసం రాత్రిళ్లు సాంస్కృతిక కార్యక్రమాలు, హరికథలు ఏర్పాటు చేశారు.శివరాత్రి మూడవ రోజు ఉదయం 8 గంటలకు స్వామి వారికి మహాన్యాస పూర్వక రుద్రాభిషేకం, మధ్యాహ్నం 12 గంటలకు పూర్ణాహుతి, సాయంత్రం 4 గంటలకు ఆది ముక్తీశ్వర స్వామి కళ్యాణం, రాత్రి 8 గంటలకు నాకబలితో మహా శివరాత్రి ఉత్సవాల ముగింపు పరి సమాప్తం కానుంది.

### క్షేత్రంలో ఏర్పాట్లు పూర్తి

మహా శివరాత్రి ఉత్సవాల సందర్భంగా కాళేశ్వరం క్షేత్రానికి భారీగా తరలి వచ్చే భక్తులకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా అధికారులు ఏర్పాట్లు పూర్తి చేశారు.దేవస్థానం పరిసర ప్రాంతాల్లో భక్తులు సేద తీరేందుకు భారీ టెంట్ లు ఏర్పాటు చేయగా భక్తుల రద్దీ దృష్ట్యా స్వామి వారి సర్వ దర్శనం, ప్రత్యేక అభిషేకాలు పూజలు ఆచరించే భక్తులకు వేర్వేరుగా ప్రత్యేక క్యూలైన్లు ఏర్పాటు చేశారు.భక్తులకు సరిపడే విధంగా పులిహోర,లడ్డూ ప్రసాదం అందుబాటులో ఉండే విధంగా సిద్ధం చేసారు.ఆలయ రాజగోపురం ప్రాకారం చుట్టూ,ఆర్చి గేట్ నుండి ఆలయం వరకు ఇరువైపులా మిరిమిట్లు గొలిపే విద్యుత్ కాంతులు ఏర్పాటు చేయడంతో ఆలయ పరిసరాలు జిగేల్ అంటున్నాయి.ఇదిలా ఉండగా త్రివేణి సంగమ గోదావరిలో పుణ్యస్నానాలు ఆచరించే భక్తులు లోతు ప్రవాహంలోకి వెళ్ళకుండా సరిహద్దు జెండాలు పాతి,భక్తులను అప్రమత్తం చేస్తూ లోతు ప్రమాదాలు జరగకుండా తీరం వద్ద రెస్క్యూ టీం లను అందుబాటులో ఉంచారు.

# బాలల హక్కులను హరించొద్దు..

- వారికి కావలసిన పాఠశాలలు ఏర్పాటు చేయాలి
- లేబర్ కార్డులు, ఆధార్ కార్డులు తప్పకుండా ఉండాలి
- ఇటుక బట్టి యజమానుల కార్మికుల సమావేశంలో సంబంధిత అధికారులు



వరంగల్ బ్యూరో, ఫిబ్రవరి 24 (జనం సాక్షి) : బాలల హక్కులను హరించవద్దని వారికోసం పాఠశాలల ఏర్పాటు చేసి విద్యార్థులకు చదువు నేర్పాలని సంబంధిత అధికారులు సోమవారం వివరించారు.ఈ మేరకు గాడిపెల్లి గుంటూర్ పల్లి సమీపంలో ఇటుక బట్టి యజమానులు కార్మికులు వారి పిల్లలతో కూడిన సమావేశాన్ని ఏ హెచ్ టి యు ఇన్స్పెక్టర్ వెంకన్న అధ్యక్షతన అవగాహన సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా చైల్డ్ వెల్ఫేర్ కమిటీ చైర్ పర్సన్ వసుధ, మామునూరు ఇన్స్పెక్టర్ రమేష్, లేబర్ ఆఫీసర్ వినోద్ కుమార్, డీఈవో ఆఫీస్ ఏ ఎం ఓ సుజన్తేజ ,చైల్డ్ వెల్ఫేర్ కమిటీ మెంబర్ మధు, డిసిపి యూనిట్ బాధ్యులు రాజు, మామునూరు సబ్ ఇన్స్పెక్టర్ శ్రీకాంత్, కృష్ణవేణి తోపాటు అనిత రెడ్డి తదితరులు ఈ కార్యక్రమంలో పాల్గొని ప్రసంగించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఇటుక బట్టీల్లో పనిచేసే కార్మికులు వారి పిల్లలతో సహా చత్తీస్గడ్ బీహార్ ఒరిస్సా ప్రాంతాల నుంచి వచ్చారని అయితే బడి ఈడు పిల్లలందరికీ పాఠశాల ఏర్పాటు చేసి వారి వారి భాషల్లో విద్య నేర్పాలని అన్నారు బాలలను కార్మికులుగా చేయొద్దని అది చట్టరీత్యా నేరమని తెలిపారు.14 సంవత్సరాల లోపు పిల్లలు పాఠశాలకు వెళ్లాల్సిందేనని తెలిపారు.

# 100 శాతం పన్నులు వసూలు చేయాలి

- మున్సిపల్ కమిషనర్ శ్రీనివాస్

భూపాలపల్లి, ఫిబ్రవరి 24 (జనం సాక్షి): భూపాలపల్లి మున్సిపాలిటీ పరిధిలో మున్సిపల్ కమిషనర్ బి శ్రీనివాస్ మంజు నగర్ లో ఇంటి యజమానుల నుంచి ఇంటి పన్ను వసూలు చేస్తున్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఇప్పటివరకు 50 శాతం మాత్రమే ఇంటి పన్ను , నల్ల పన్ను, ట్రేడ్ లైసెన్స్ వసూలు చేస్తున్నారు. ఇకనుంచి 100% పన్నులు వాసులు చేయాలని ఆదేశాలు జారీ చేశారు. పన్నుల వాసుల్లో యజమానులు అందరూ సహకరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ మేనేజర్ రమేష్ , రెవెన్యూ ఇన్స్పెక్టర్ భాస్కర్ , బిల్ కలెక్టర్లు వార్డు ఆఫీసర్లు తదితరులు పాల్గొన్నారు.

# జిల్లా టైక్వాండో అసోసియేషన్ డిస్టిక్ లెవెల్ కాంపిటీషన్

- టైక్వాండో మాస్టర్ ఎండి.అబ్బాస్

జనగామ ప్రతినిధి, ఫిబ్రవరి 24(జనంసాక్షి ): జనగాం జిల్లా టైక్వాండో అసోసియేషన్ ఆధ్వర్యంలో డిస్టిక్ లెవెల్ కాంపిటీషన్ నిర్వహించారు. టైక్వాండో మాస్టర్ ఎండి.అబ్బాస్ మాట్లాడుతూ దీంట్లో సుమారు 100 మంది విద్యార్థులు పాల్గొని వాళ్ళ ఫైట్ మరియు పుంసే లో మెడల్స్ గెలుపొందారని తెలిపారు. ఈ కాంపిటీషన్ లో వైవిజ్ఞ, సాయి వైష్ణవి, బానోతు సంతోష్, మనః వుల్ జియా, మహేక్ ఉల్ జియా, జి.సాయికృష్ణ, జి.సాకేత్, అమూల్య, నందిని, సుప్రియ, ఉదయ్ చరణ్, శ్రావ్య, హంసి, మన్విత్, సాయి చరణ్, గాయత్రి, జలీల, శ్రేయన్ష్, శివాని లు గోల్డ్ మెడల్ గెలుపొందారు. ఈ విద్యార్థులు వచ్చే నెల హైదరాబాద్లో స్టేట్ లెవెల్ కాంపిటీషన్లో పార్టిసిపేషన్ చేస్తారన్నారు. ఈ కార్యక్రమం లో విద్యార్థుల తల్లితండ్రులు టైక్వాండో కోచ్, మెరుగు క్రాంతి, సిహెచ్ అనూష, బానోతు రుద్ర, సిహెచ్ అఖిల, చిన్నాల మణిదీప్, తదితరులు పాల్గొన్నారు.



# పడమట ముఖం ఉన్న పవిత్ర పుణ్యక్షేత్రం

- త్రికూట ఆలయం పై చిన్న చూపు ఎందుకు...?




కొత్తగూడ ఫిబ్రవరి 24 (జనంసాక్షి) : ఓరుగల్లును ఏలినటువంటి ఆనాటి కాకతీయ రాజులు నిర్మించిన అతి పురాతనమైన శివాలయాలను అంగరంగ వైభవంగా భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా చూసే పనిలో ఆలయ కమిటీలు ఉన్నాయి.ఆనాటి కాకతీయ రాజులు ఆనాటి కాలంలో ఏక,ద్వి, త్రికూట అదే విధంగా పంచముఖ ఆలయాలను నిర్మించారు. కాకతీయ రాజులు ఏలినటువంటి గిరిజన ప్రాంతంలో ఉన్న అతి పురాతన మహా త్రికుటాలయంలో (బ్రహ్మ సూత్ర)మహా శివ లింగం మహబూబాబాద్ జిల్లా కొత్తగూడ మండలం గుండంపల్లి గ్రామ శివారులో పాఖాల అభయారణ్యంలో 12వ శతాబ్దం లో నిర్మించిన మహా పుణ్యక్షేత్రం చుట్టూ పచ్చని అడవి ప్రకృతి అందాలు నిండుకుండల రెండు చెరువుల నడుమ కాకతీయ రాజుల్లో ఒకరైన ప్రతాప రుద్రుడు రాతి నిర్మాణం శిల్పకళా ఉట్టిపడే విధంగా ఆలయ నిర్మాణం చేపట్టినట్లు రాతి పై లికించిన చరిత్ర చెబుతోంది. మహా పుణ్యక్షేత్రం గుండం ఆలయంలో గిరిజన తల్లీ జడల రామక్క స్వయంగా శివుని ఆశీస్సులు పొంది ఆ ప్రాంత ప్రజల కోరికలు తీరుస్తూ గుండం రమక్క గుడి పేరుగాంచి ఓరుగల్లును పాలించిన కాకతీయుల శిల్పకళ దైవభక్తి గత వైభవ చరిత్ర గుండం శివాలయం లో చూడవచ్చు. కొత్తగూడ ఏజెన్సీ ప్రాంతంలో ఉన్నటువంటి ప్రాచీన మహా గుండం శివాలయం పూర్తిగా కూలిపోతూ వారసత్వ కళా సంపద కాలగర్భంలో కలిసి పోతున్నాయని ఇప్పటికైనా దేవదాయ శాఖ,పురావస్తు శాఖ సంబంధిత అధికారులు,జిల్లా కలెక్టర్ స్పందించి ఆలయ అభివృద్ధికి కృషి చేయాలని భక్తులు,శ్రీ రాజరాజేశ్వర ఆలయ కమిటీ సభ్యులు కోరుతున్నారు.

# సీతారాంపురం స్కూల్లో పిచ్చికుక్కల స్వైర విహారం



మరిపెడ ఫిబ్రవరి 24 (జనంసాక్షి) : మహబూబాబాద్ జిల్లా మరిపెడ మున్సిపల్ కేంద్రంలోని సీతారాంపురం స్కూల్లో విలేకరి చింత వెంకన్న వృత్తి నిమిత్తం వెళ్లగా అక్కడున్న కుక్క ఒక్కసారిగా మీదికి వచ్చి కరిచింది. దీనిపై ఆరా తీయగా ఉపాధ్యాయులు దురుసుగా సమాధానం ఇచ్చారు. అనంతరం మరో వ్యక్తి సహాయం తో స్థానిక మరిపెడ మున్సిపల్ కేంద్రంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రానికి వెళ్లగా, డాక్టర్ గుగులోతు రవి, కుక్క కాటుకు గురైన చింత వెంకన్నను చూసి, వైద్యం చేసి ,తగు సూచనలు ఇచ్చారు.

# మావోయిస్టు సభ్యురాలు లొంగుబాటు



ములుగు జిల్లా పోలీసుల ఎదుట నిషేధిత సిపిఐ మావోయిస్టు పార్టీ డివిజనల్ కమిటీ సభ్యురాలు పుల్సం పద్మ లొంగిపోయారు. లొంగిపోయిన వారికి రివార్డ్‌తో పాటు, ప్రభుత్వ పునరావాసం కల్పించి, వారిని అన్ని విధాలుగా ఆదుకుంటామని ములుగు జిల్లా ఎస్పీ డా శబరీష్ ఐపీఎస్ తెలియజేశారు.

– ములుగు ప్రతినిధి, ఫిబ్రవరి 24 (జనంసాక్షి) :

# ఎమ్మెల్సీ ఎలక్షన్ పోలింగ్ కేంద్రాన్ని పరిశీలించిన డీఎస్పీ



పెద్దవంగర ఫిబ్రవరి 24(జనం సాక్షి) : ఎమ్మెల్సీ పోలింగ్ కేంద్రంలో అన్ని సదుపాయాలు ఉండాలని డి.ఎస్.పి కృష్ణ కిషోర్ అన్నారు. సోమవారం మండల కేంద్రంలోని ఉన్నత పాఠశాలలో ప్రభుత్వం ఏర్పాటు చేసిన 51 వ ఎమ్మెల్సీ టీచర్స్ ఎలక్షన్ పోలింగ్ కేంద్రంలోని వసతులు విద్యుత్ సదుపాయం, మరుగుదొడ్లు, తాగునీరు వంటి సదుపాయాలను ఆయన పరిశీలించారు. అనంతరం పోలింగ్ కేంద్రానికి భద్రత నిమిత్తం తగు సూచనలు చేశారు. ఈ కార్యక్రమంలో ఎంఈఓ బుధవారం శ్రీనివాస్ , సీఐ గణేష్, ఎస్సై కాంతి కిరణ్, ఉపాధ్యాయులు రాజలింగం సదయ్య శ్రీధర్ మొదలగువారు పాల్గొన్నారు.

# మృతుల కుటుంబాలను పరామర్శించి ఝాన్సీ రెడ్డి



పెద్దవంగర ఫిబ్రవరి 24(జనం సాక్షి) : కార్యకర్తలను కంటికి రెప్పలా కాపాడుకుంటా కాంగ్రెస్ పార్టీ పాలకుర్తి ఇన్చార్జ ఝాన్సీ రెడ్డి అన్నారు. సోమవారం మండలంలోని బొమ్మకల్, పెద్దవంగర, పడమటి తండా, పోచంపల్లి, రాజమంసింగ్ తండా గ్రామాలలో పలు మృతుల కుటుంబాలను పరామర్శించి ప్రగాఢ సానుభూతిని వ్యక్తం చేసిన పాలకుర్తి నియోజకవర్గ ఇంచార్జ్ ఝాన్సి రాజేందర్ రెడ్డి, వారి కుటుంబ సభ్యులకు ఆర్థిక సాయం అందజేశారు.వారి వెంట మండల నాయకులు, మండల అధ్యక్షులు ముద్దసాని సురేష్,రంగు మురళి, గద్దల ఉప్పలయ్య, బందారు వెంకన్న, దంతాలపల్లి ఉపేందర్, లింగమూర్తి, సుంకరి అంజయ్య, శ్రీనివాస్, బిస్ హరీష్, నాయకులు, వివిధ గ్రామ పార్టీ అధ్యక్షులు, తదితరులు, ఉన్నారు..